www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 14-1-2025 | సంపుటి : 21 | సంచిక : 119 | పేజీలు : 12 + 12, వెల : రూ. 7/-

Published from , Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అనుమతులతో లెక్కలేదు

- బరులు ఏర్పాటు యధాతథం
- గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలు



**భీమవరం, (నినాదం):** సంక్రాంతి కోడి పందాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా బరులు రెడీ అయ్యాయి. పందాల నిర్వాహకులు అనుమతుల కోసం ఎదురుచూ స్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా పందాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వందకుపైగా కీలక బరులు ప్రారంభించడానికి సర్వం సిద్ధమైంది.

**నినాదం పాఠకులకు, ప్రకటనకర్తలకు మరియు ఏజెంట్లకు**




**...సెలవు...**

సంక్రాంతి సందర్భంగా నేడు నినాదం కార్యాలయానికి సెలవు. కావున బుధవారం (15-01-2024) సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం(16-01-2025).

## యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా



ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా, యమునా, సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు.

2

# సంబరంగా భోగి సంబరాలు

**బాధలకు స్వస్తి పలికి, ఆనందాలను ఆహ్వానించడమే భోగి**

- తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు
- భోగిమంటలు వేసిన మంత్రులు



**హైదరాబాద్/విజయవాడ,(నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు సంబరంగా సాగాయి. వేకువ జామునే భోగిమంటలు వేశారు. ముందర భోగి మంటలు మండు తున్నాయి. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆ వీధిలోని వారందరూ తమతమ ఇళ్ళ ముందర భోగి మంటలు వేసి, వాటి చుట్టూ కూర్చుని సంతోషంగా కబుర్లు చెప్పుకుంటూ చలి కాచుకున్నారు. బంధాలను చిక్కపరు స్తాయి. జ్ఞాపకాలను పదిలపరుస్తాయి.

2

### పవన్ కల్యాణ్.. పట్టుదలతో అభివృద్ధి

**జనసేన కార్యాలయంలో భోగిమంటలు వెలగించిన మంత్రి నాదెండ్ల...**

తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటున్నాం..



## ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి

**పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు**

ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

2





**కాశ్మీర్‌లో ప్రశాంతంగా ఎన్నికలతో**

## సిఎంను అయ్యా

- ఎన్నికల నిర్వహణ హామీ నిలబెట్టుకున్నమోడీ
- ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించిన ఒమర్ అబ్దుల్లా

ప్రధాని మోడీ విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు.

2

# ఎక్కడా సమన్వయ లోపం లేదు

**టీటీడీపై తప్పుడు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం**

- సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళుతున్నాం
- సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు తగవు
- స్పష్టం చేసిన టిటిడి ఇవో, ఛైర్మన్

తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై రకరకాల పోస్టులు పెడుతున్నారు.. అయితే, సోషల్ మీడియాలో టీటీడీపై తప్పువు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం అని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు.. తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దర్శన టిక్కెట్లు తిరుపతిలోనే జారి చేస్తామని స్పష్టం చేశారు.. అయితే, మార్పులు చేయాల్సి వస్తే వచ్చే ఏడాదికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు.. తొక్కిసలాట ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.. ఆ ఒక్క ఘటన మినహా మిగిలినవి అన్ని బాగా జరిగాయని తెలిపారు.

**తిరుమల, (నినాదం):** తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పార దర్శక మైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటు న్నామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలి పారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందిం చేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చునేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీ లించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయా లని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్‌కు, ఈవో శ్రీ శ్యామల రావుకు మనస్పర్ధలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తు లకు మెరుగైన సేవలు అందించామన్నా రు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు.

➤ మిగతా 2వ పేజిలో..

### సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

**ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు**



**చిత్తూరు, (నినాదం):** చిత్తూరు జిల్లా నారావారి పలెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చి దిద్దిన వారందరికీ రూ. 10, 116 చొప్పున కానుక ఇస్తు న్నట్లు తెలిపారు.

2

### వైఎస్ఆర్ బతికి ఉన్నా తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదు

**మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి**



**అమరావతి, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర విభజనపై ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగి ఉండేది కాదని చాలా మంది అనుకుంటూ

2

### సంక్రాంతి ముసుగులో నిబంధనలు ఉల్లంఘన

**ఆర్‌టిఎ తనిఖీల్లో ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300 కేసులు**



**హైదరాబాద్, (నినాదం) :** సంక్రాంతి నేపథ్యంలో నిబంధనలకు విరు ద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై రవాణాశాఖ కొరడా ఝుళిపించింది.

➤ మిగతా 2వ పేజిలో..

### ఈ ప్రభుత్వం ఆయువు నాలుగు నెలలే



జాగ్రత్తగా ఉండు.. అంటూ సిఐకి జగన్ హెచ్చరిక



### లాస్‌ఏంజెల్స్‌లో... కార్చిచ్చు

అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు వ్యాప్తి కొనసాగుతోంది. వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి.

- అదుపులోకి రాని మంటలు
- ఇప్పటి వరకు 24 మంది దుర్మరణం
- న్యూ ఇయర్ వేడుకల బాణాసంచా కొంపముంచింది
- పలు కోణాల్లో దర్యాప్తు ముమ్మరం

2

### మరింత సురక్షితంగా...... కార్గిల్

- జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ
- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు




**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్ మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభిం చారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్

➤ మిగతా 2వ పేజిలో..

నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం | తెలంగాణ
14-1- 2025
www.ninadam.co.in

# సంబరంగా భోగి సంబరాలు

భోగము అంటే ఆనందం. భోగము అంటే సంతోషం. బాధలకు స్వస్తి పలికి, ఆనందాలను ఆహ్వానించడమే భోగి పండగ పరమార్థం. అందుకే మనకు భారంగా ఉండే అవసరం లేని, ఉపయోగం లేని వస్తువులను భోగి మంటల్లో పడేస్తాం. ప్రకాశం జిల్లా టంగుటూరు తూర్పునాయుడుపాలెంలోని తన నివాసంలో భోగి వేడుకల్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం పాటు పడుతోందన్నారు. సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులకు, కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి బకాయిలు రూ. 6,700 కోట్లు విడుదల చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన నాదెండ్ల మనోహర్ కు జనసేన వీరనారిమణులు స్వాగతం పలికారు. స్థానిక జనసేన తెనాలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి ఉత్సవాల్లో చిన్నారులతో కలసి సోమవారం భోగిమంటలు వెలిగించారు. సంక్రాంతి భోగి పండుగ పురస్కరించుకొని సోమవారం కదిరి పట్టణం హిందూపూర్ రోడ్డు లోని శ్రీలక్ష్మి నరసింహ నగర్ లోని సుమారు 30 కుటుంబాలు వేకువజామున ఒక చోటికి చేరుకుని భోగి మంటలు వేసి సంక్రాంతి ముగ్గులు వేసి, భోగి మంటను వెలిగించి మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేస్తూ పల్లెటూరి సంప్రదాయ వాతావరణంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.

## పవన్ కల్యాణ్.. పట్టుదలతో అభివృద్ధి

గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకాయిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతాలో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందుగానే సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అద్భుతంగా పనిచేసినందుకు గర్వపడుతున్నాం అన్నారు మంత్రి మనోహర్.. 6830 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేయటమే కాక 94 శాతం రైతుల ఖాతాల్లో నగదు చెల్లించాం అన్నారు.. గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వం కేవలం 4000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం సుమారు 70 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పట్టుదలతో రాబోయే ఐదేళ్లలో రైతాంగం అద్భుతంగా ఉంటారని.. వారికి అండగా నిలబడతామన్నారు.. ఇక, పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు మిత్రులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధితో ముందుకు వెళుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు..

# అనుమతులతో లెక్కలేదు

అయితే ఇప్పటికే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాల బరులు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ అవి ఈ పండుగ సీజన్‌లో ఖచ్చితంగా అమలయ్యే అవకాశాలు లేనట్టు తెలుస్తుంది. పోలీసు యంత్రాంగం కూడా చేతులెత్తేయడంతో పబ్లిక్‌గా బరులు ప్రధాన రహదారుల చెంతనే ఏర్పాటవుతున్నాయి. వీటిని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు సైతం ముందుకు వస్తుండడంతో అధికారులు చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినాల ముసుగులో జూద క్రీడల నిర్వహణకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జోరుగా కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలవ్యాప్తంగా కోడిపందాల నిర్వాహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొబ్బరితోటలు, ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసుకుని అక్కడ ట్రాక్టర్లతో చదును పనులు చేయిస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు వాటి చెంతనే గుండాటలు ఆడుకునేందుకు రూ. లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరిగిపోతున్నాయని చెబుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. గతం కంటే భిన్నంగా జిల్లా వ్యాప్తంగా భారీగా పందెం బరుల ఏర్పాటుకు కూటమి నేతలతో పాటు వైసీపీ నేతలు కూడా ఎవరికి తగిన తీరిలో వారు బరుల ఏర్పాటులో రంగంలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బరులు నిర్వహిస్తున్నారు. ఐ. పోలవరం మండలం మురమళ్ళ, కాట్రేనికోన మండలం చెయ్యేరు, ముమ్మిడివరం మండలం కొత్తలంకలతో పాటు ఉప్పలగుప్తం మండలం ఎస్. యానాం, అమలాపురం మండలం లోని అనేక ప్రాంతాలతో పాటు రాజోలు, పి. గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో భారీగా పందెం బరులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 216 జాతీయ రహదారిని ఆనుకుని బరులు ఏర్పాటవుతున్నాయి. మరోవైపు సంక్రాంతి సంబరాల పేరిట సెట్టింగులు వేసి ఆ ముసుగులోనే గుండాట, పేకాట, కోడి పందాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడక్కడా తమ ఉనికిని చాటుకునేందుకు ప్లెక్సీలు పెట్టి ఫొటోలు తీయడం 'షరా మామూళ్ల'గానే మారింది. మరికొన్ని చోట్ల పోలీసు బందోబస్తు నడుమ బరులను ట్రాక్టర్లతో దున్నేస్తున్నట్టు చేస్తున్నప్పటికీ అవి మొక్కుబడిగానే జరుగుతున్నాయి. బరి ఒకచోట ఉంటే మరోచోట ట్రాక్టర్‌తో దున్నే పనులు చేయడం కనిపిస్తోంది. ఈ సారి మురమళ్లలో భారీ ఏర్పాట్ల నడుమ కోడిపందాలు నిర్వహించడానికి వీఐపీ బరిని సిద్ధం చేస్తున్నారు. కోడిపందాల బరుల వద్ద కొన్నిచోట్ల ఇప్పటికే బెల్టుషాపులు పబ్లిక్‌గా వెలిశాయి. నిబంధనకు విరుద్ధంగా బహిరంగ లిక్కర్ విక్రయాలు పందెం బరుల వద్ద చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీసు యంత్రాంగం కనుసన్నల్లోనే బరులు ఏర్పాటయ్యే విధంగా కూటమి నాయకులు, పోలీసులతో మంతనాలు జరుపుతున్నారు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు ఇష్టం లేకుండా బరులు వేస్తుంటే వాటిని పోలీసులు అడ్డుకునే విధంగా వ్యూహాలు రూపొందించారు.

## యూపీకి కాసులు కురిపించనున్న కుంభమేళా

**ప్రయాగ్‌రాజ్ :**ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ. 7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. అయితే మహా కుంభమేళాకు రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ. 2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ. 5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ. 2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ. 10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ. 4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా 2019లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ. 2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు.

## సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు చూసి ఆనందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి భోగి పండుగ శుభాకాంక్షలు.' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు.

# ఎక్కడా సమన్వయ లోపం లేదు

తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు , తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామ న్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నా మన్నారు. టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మ వద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నా మన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామ న్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్ లైన్ లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్‌మెంమెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు. ఇక, టీటీడీలో సమన్వయం లోపం ఉందంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఈవో శ్యామలరావు కొట్టిపారేశారు టీటీడీలో సమన్వయ లోపం లేదని స్పష్టం చేసిన ఆయన.. టీటీడీలో చైర్మన్ కీలకం.. పాలకమండలిలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. అయితే, బైరాగిపట్టెడ లో భక్తులను అనుమతించే సమయంలో ప్రోటోకాల్ మేరకు విధానం పాటించలేదన్నారు.. చైర్మన్ కి నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఆరు నెలలుగా ఎన్నో మంచి పనులు చేశాం.. వాటిని పక్కన పెట్టేసి తొక్కిసలాట ఘటన పైనే విమర్శలు చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్ కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. విచక్షణ కోటాను , మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరతిగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి:**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బలహీన సంకేతాల నడుమ ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, జొమాటో, ఎల్‌అండ్‌టీ షేర్లలో విక్రయాలు సూచీలపై మరింత ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 1,000 పాయింట్లకు పైగా పడిపోగా.. నిఫ్టీ 23,100 దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 76,629.90 (క్రితం ముగింపు 77,378.91) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 1000 పాయింట్లు పైగా కోల్పోయి 76,249.72 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1,048.90 పాయింట్ల నష్టంతో 76,330.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.55 పాయింట్ల నష్టంతో 23,085 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.61 వద్ద స్థిరపడింది. భారత్‌లో యాపిల్ జోరు.. 2024లో రూ. లక్ష కోట్లు దాటిన ఐఫోన్ ఎగుమతులు . సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, ఎంఅండ్‌ఎం, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. టీసీఎస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌యూఎల్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.83 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,708.10 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. జపాన్ నిక్కీ, హాంకాంగ్, ఏఎస్‌ఎక్స్ మార్కెట్లు 1 శాతం మేర నష్టాల్లో ముగిశాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికా బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణమంటున్నారు. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి రోజురోజుకూ బక్కచిక్కిపోతోంది. సోమవారం 86.61 వద్ద స్థిరపడింది. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఇబ్బందులు తప్పవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు దారితీయొచ్చు. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీసే అవకాశాలున్నాయి.

## సంక్రాంతి ముసుగులో నిబంధనలు ఉల్లంఘన

గత నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగు తోన్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300లకు పైగా కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ ఎన్ ఫోర్స్ మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయ ని..ఆ నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టామ న్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## వైఎస్ఆర్ బతికి ఉన్నా తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదు



ఉంటారని కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నా తెలంగాణ ఏర్పాటు ఆగేది కాదని తెలిపారు. ఏపీలోని విజయ వాడలో జరిగిన సంక్రాంతి ఆత్మీయ సమ్మేళ నంలో కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 2014లో కాదు.. అసలు 2009లోనే తెలం గాణ రాష్ట్రం రావాల్సి ఉండేదని పేర్కొన్నారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకం కాదనే తీర్మానాన్ని రాజశేఖరరెడ్డి హయాంలోనే కాంగ్రెస్ అధిష్ఠానం పెట్టించాలని చూసిందని కిరణ్ కుమార్ రెడ్డి సంచలన విషయాన్ని వెల్లడించారు. తాను చీఫ్ విప్‌గాఉన్నప్పుడు రాజశేఖరరెడ్డి పిలిచి.. 'మనం తెలంగాణ రాష్ట్రానికి అనుకూలం' అనే తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టాలని చెప్పారని తెలిపారు. ఎన్నికల ముందు మనం ఈ తీర్మానాన్ని పెడితే మనం ఓడిపోతామని వైఎస్‌తో తాను చెప్పానని అన్నారు. 'నా చేతుల్లో ఏమీ లేదు. రాష్ట్ర విభజన చేయాలని ప్రణబ్ ముఖర్జీ చెప్పారు' అని వైఎస్ఆర్ తనతో అన్నారని చెప్పారు. దీంతో తాము ప్రణబ్ ముఖర్జీతో మాట్లాడామని.. 'మేం తెలంగాణకు అనుకూలం' అనే తీర్మానాన్ని 'మేం తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్చి పెట్టామని వెల్లడించారు.

# లాస్‌ఏంజెల్స్‌లో కార్చిచ్చు

**లాస్‌ఏంజిల్స్:**లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లుతోంది. ప్రాణనష్టం సైతం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం.. కార్చిచ్చులో మరణించిన వారి సంఖ్య 24కు పెరిగింది. మరణించిన వారిలో అత్యధికంగా ఏటోన్స్ ÷ర్‌లోనే 16 మంది కాగా, పాలిసేడ్స్‌లో 8 మంది ఉన్నారు. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇక ఈ అగ్ని ప్రమాదాల్లో సుమారుగా 16 మంది తప్పిపోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. మంటల ధాటికి ఇప్పటి వరకూ 12,000 నిర్మాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. అంతేకాదు, పాలిసేడ్స్‌లో 23,707, ఏటోన్‌లో 14,117ఎకరాలు, కెన్నెత్‌లో 1,052, ముర్సెట్‌లో 779 ఎకరాలు దగ్ధమైనట్లు పేర్కొంది. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత వినాశకరమైన ప్రకృతి వైపరీత్యమని కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ అన్నారు. కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది. లాస్ ఏంజెలెస్‌లోని కార్చిచ్చుల వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. కొన్ని చిన్న మంటలను అదుపు చేసినా.. పాలిసేడ్స్, ఏటోన్ ప్రాంతాల్లో వ్యాపించిన మంటలను మాత్రం పూర్తిస్థాయిలో అదుపు చేయలేకపోతున్నారు. మరోవైపు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కాల్చిన బాణాసంచాతోనే ఇది మొదలైనట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఈ అగ్ని ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 24కు చేరింది. అత్యధికంగా ఏటోన్ ఫైర్‌లోనే 16 మంది ప్రాణాలు కోల్పోగా.. పాలిసేడ్స్‌లో 8 మంది మరణించారు. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేయడానికి కొన్ని రసాయనాలు కలిపిన ఫోస్ చెక్ అనే మిశ్రమాన్ని దాదాపు 9 విమానాలు, 20 హెలికాప్టర్ల సాయంతో నగరంపై వెదజల్లుతున్నారు. పింక్ రంగులో ఉన్న ఆ పదార్థం అక్కడి నిర్మాణాలు, మొక్కలపైనా అవి పడి అగ్నికీలల వ్యాప్తిని నెమ్మదింపజేస్తుంది. దీనిలోని అమ్మోనియం పాలీపాస్ఫేట్ అంతవేగంగా ఆవిరి కాదు. దేనిమీదైనా పడితే సుదీర్ఘకాలం ఉండిపోతుంది. ఇది వృక్షాలపై పడి.. అగ్నికి ఆక్సిజన్ అందకుండా చేయడంతో అవి వేగంగా వ్యాపించలేవు. లాస్ ఏంజెలెస్‌లో అతిపెద్దదైన పాలిసేడ్స్ ఫైర్ కారణం న్యూఇయర్ వేడుకలని అనుమానిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కాల్చిన టపాసులతో అంటుకొని అక్కడ అగ్నిప్రమాదం జరిగింది. దానిని ఆర్పినా.. మిగిలిన నిప్పునకు బలమైన గాలులు తోడు కావడంతో కార్చిచ్చు రాజుకొన్నట్లు అనుమానిస్తున్నారని వాషింగ్టన్ పోస్టు కథనంలో పేర్కొంది. ఉపగ్రహ చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్లు, స్థానికులను ఇంటర్వ్యూ చేసిన అనంతరం పాలిసేడ్స్ ఫైర్ అక్కడే మొదలైందని ఆ పత్రిక చెబుతోంది. సంపన్న ప్రాంతమైన పాలిసేడ్స్ సహా ఇతర ప్రాంతాల్లో విలువైన వస్తువులను వదిలేసి చాలా ఇళ్లు ఖాళీ చేశారు. దొంగలకు అవే లక్ష్యంగా మారుతున్నాయి. ఇప్పటివరకు 29 మంది దొంగలను అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్ కౌంటీ షరీఫ్ రాబర్ట్ లూనా వెల్లడించారు. వీరిలో ఒకరు ఏకంగా అగ్నిమాపక సిబ్బంది దుస్తుల్లో అక్కడ సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఖాళీ ఇళ్లను కాపాడేందుకు 400 మంది నేషనల్ గార్డ్సను ఇక్కడ మోహరించారు. ఇక ఇటీవల కెన్నెత్ ÷ర్‌ను అంటించినట్లు అనుమానిస్తున్న వ్యక్తి మెక్సికో నుంచి వచ్చిన అక్రమ వలసదారుడిగా గుర్తించారు. అతడి నుంచి బ్లోటార్చ్‌ను కూడా స్వాధీనం చేసుకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. లాస్ ఏంజెలెస్‌లో ప్రైవేటు డ్రోన్లు అగ్నిమాపక విమానాలకు ప్రాణాంతకంగా మారాయి. తాజాగా ఓ డ్రోన్ సూపర్ స్కూపర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో విమానం దెబ్బతింది. అసలే వనరులు చాలక లాస్ ఏంజెలెస్ ఇబ్బందిపడుతున్న వేళ ఈ డ్రోన్లు తలనొప్పిగా మారాయి. తాజాగా ఆ డ్రోన్ ఆపరేటర్ కోసం ఎఫ్‌బీఐ గాలింపు మొదలుపెట్టింది.

## మరింత సురక్షితంగా కార్గిల్

ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015 లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ము కశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలి

**అమరావతి, (నినాదం):** పండుగ సందడితో తెలుగు రాష్ట్రాలు పల్లెలు శోభాయమానంగా మారాయని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'సూర్య భగవానుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్య సమయాన ధాన్య రాశులను లోగిళ్లకు మోసుకువచ్చే సంక్రాంతి వేళ భారతీయులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రంగవల్లులు..గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి. అలాంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెల వైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తోంది. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక కొంతవరకు పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగ వేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది.. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## ఈ ప్రభుత్వం ఆయువు నాలుగు నెలలే

కడప : పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌పై వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బెదిరింపులకు దిగారు. 'ఈ ప్రభుత్వం రెండు లేదా నాలుగు నెలల్లో మారిపోవచ్చు.. ఆ తర్వాత మీ కథ ఉంటుంది' అని హెచ్చరించారు. జగన్ సమీప బంధువు వైఎస్ అభిషేక్‌రెడ్డి అంత్యక్రియలు పులివెందులలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన జగన్ తిరుగు ప్రయాణంలో హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. వివిధ విచారణల్లో భాగంగా డీఎస్పీ దూకుడు ప్రదర్శిస్తున్నారని జగన్ వద్ద వైకాపా నేతలు ప్రస్తావించారు. హెలిప్యాడ్ వద్ద ఆగిన జగన్.. డీఎస్పీని పిలిపించారు. డీఎస్పీ మరో ఇద్దరు సీఐలతో జగన్ వద్దకు వెళ్లారు. ఆయన్ను ఉద్దేశించి జగన్ తీవ్ర స్వరంతో మాట్లాడుతూ... జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. డీఎస్పీ మౌనంగా విని, అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు డీఎస్పీ తన బాధ్యతలను నిర్వహిస్తుండగా అందరిముందు బెదిరించడం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది.

## కాశ్మీర్‌లోప్రశాంతంగా ఎన్నికలతో సిఎంను అయ్యా

**శ్రీనగర్, (నినాదం):** ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీని కొనియాడారు. మోదీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. అప్పుడే కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారని అన్నారు. అన్నట్లుగానే నాలుగు నెలలలోపు జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యిందని పేర్కొన్నారు. దాని ఫలితంగానే నేడు తాను ముఖ్యమంత్రి పదవిలో ఉన్నానన్నారు. జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని.. ఎక్కడా రిగ్గింగ్, అధికార దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుస్తారని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ భారత దేశంలోని ఒక రాష్ట్రంగా జమ్మూకశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధాని మోదీ కృషి వల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అన్నారు. పర్యటకపరంగా కూడా కశ్మీర్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మితమైన జడ్-మోడ్ సొరంగాన్ని నేడు ప్రధాని మోదీ ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
5-1-679, సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500001

**అమ్మకం ఉద్దేశించి ప్రకటన (30 రోజుల ప్రకటన)**

**సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6) క్రింద అమ్మకమునకు ఉద్దేశించి ప్రకటన.**

ప్రదేశము: హైదరాబాద్, తేది: 10.01.2025

**ఎ) మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత)** కార్పొరేట్ ఆఫీస్: ఇ.నెం. 8-2-601/ఎ-3/4, ప్లాట్ నెం. 221/ఎ, పంచవటి కాలనీ, బంజారాహిల్స్, రోడ్ నెం. 10, హైదరాబాద్-500034. రిజిస్టర్ ఆఫీస్: 1-1-79/ఎ/6, జవహర్ నగర్, భాగ్యనగర్ స్టూడియో కాంప్లెక్స్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, హైదరాబాద్-500020.
**సి) శ్రీమతి అరవింద పిల్లారిశెట్టి,** ఫ్లాట్ నెం. 303, ఫ్రెండ్స్ అవెన్యూ, ప్లాట్ నెం. 550, రవీంద్ర కో-ఆపరేటివ్ సొసైటీ లే-అవుట్, మాదాపూర్, హైదరాబాద్-500081.
**బి) శ్రీ విక్రమ్ పిల్లారిశెట్టి,** ఫ్లాట్ నెం. 303, ఫ్రెండ్స్ అవెన్యూ, ప్లాట్ నెం. 550, రవీంద్ర కో-ఆపరేటివ్ సొసైటీ లే-అవుట్, మాదాపూర్, హైదరాబాద్-500081.
**డి) శ్రీ మంజి పటేల్,** ఇం.నెం. 11-9-133/1 (కొత్త) లక్ష్మీనగర్ కాలనీ, కొత్తపేట్, హైదరాబాద్-500035.
**విషయము: ఇండియన్ బ్యాంక్ ఎస్ఎఎం హైదరాబాద్ బ్రాంచ్ వద్ద మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓసిసి ఖాతా నెం. 50313960453) పేరున రుణ ఖాతా.**

**మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారు ఇండియన్ బ్యాంక్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. ఇప్పుడు పరిపాలన కారణాల వలన స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ వర్టికల్, హైదరాబాద్‌కు మార్చబడినది. తిరిగి చెల్లింపు కొరకు షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తి/ఆస్తులు ఇకమీదట "ఆస్తి/లు"గా వ్యవహరించబడును, తనఖాపెట్టుట ద్వారా సెక్యూర్ చేయబడినది. కానీ **మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారు బ్యాంకుకు చెందిన బకాయి చెల్లించుటలో విఫలమైనారు. కావున అధీకృత అధికారి ద్వారా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సంక్షిప్తముగా "చట్టముగా" వ్యవహరించెదరు)లోని సెక్షన్ 13(2) క్రింద బ్యాంకుకు చెందిన బకాయి మొత్తము అనగా **14.02.2017** నాటికి **రూ. 5,16,73,384.67/- (రూపాయలు ఐదు కోట్ల పదహారు లక్షల డెబ్బై మూడు వేల మూడు వందల ఎనభై నాలుగు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో చెల్లించమని రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు అయిన **మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులను** కోరుతూ **తేది: 14.02.2017తో డిమాండ్ నోటీసును** జారీచేసినారు. కానీ తేది: 14.02.2017తో డిమాండ్ నోటీసు పంపినప్పటికి **మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు** అందరు చెల్లించుటలో విఫలమైనారు.
కాని **మెస్సర్స్ ధన్యాత్ విక్టువల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులకు డిమాండ్ నోటీసును** పంపినప్పటికి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. అధీకృత అధికారి అన్ని లీగల్ ఫార్మాలిటీస్ పాటించిన తరువాత 24.04.2017న చట్టం క్రింద దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. కావున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావలసిన బ్యాలెన్స్ బకాయి మొత్తము వసూలు చేసుకొనుటకు స్వాధీనంచేసుకొన్న ఆస్తులను అమ్ముటకు హక్కులు కలిగియున్నారు. ఇందుకు సంబంధించి అధీకృత అధికారి క్రింద తెలిపిన షెడ్యూల్ సెక్యూరిటీలను ఇ-వేలం పద్ధతిలో అమ్ముటకు ఉద్దేశించినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2) మరియు రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తరువాత అమ్మకమునకు ఉద్దేశించినందున ఈ నోటీసు జారీచేయుచున్నాము.
గమనిక: **తేది: 07.01.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 11,08,41,687.66 (రూపాయలు పదకొండు కోట్ల ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల ఎనభై ఏడు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే)** మరియు తేది: 08.01.2025 నుండి దానిపై తదుపరి వడ్డీ, ధరలు, ఇతర ఛార్జీలు మరియు వ్యయములతో చెల్లించవలసియున్నది. కావున 30 రోజుల తరువాత అధీకృత అధికారి/ ఈ క్రింది సంతకందారు ద్వారా చట్ట ప్రకారం ఏ సమయములోనైనా క్రింద తెలిపిన షెడ్యూల్ ఆస్తులను ఇ-వేలం పద్ధతిలో అమ్మకమునకు పెట్టెదరని మరియు 30 రోజుల నోటీసుగా దీనిని గమనించగలరు. ఫార్మాలిటీస్ పాటించిన తరువాత మీకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద ఇ-వేలం ద్వారా అమ్మకం ప్రకటన పత్రికా ప్రచురణ సెక్యూర్డ్ క్రెడిటార్ జారీచేసిన తరువాత చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద ఆస్తిని విడిపించుకునే హక్కు మీకు ఉండదు.
అమ్మకం ఇ-వేలం పద్ధతిలో నిర్వహించబడును. షెడ్యూల్‌లో పేర్కొన్న విధముగా అమ్మకము కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము (ఇఎండి)ను ఈ క్రింది విధముగా నిర్ణయించడమైనది. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి అత్యధిక ఆఫరు/టెండరు/ బిడ్డు దాఖలు చేసిన వ్యక్తికి సంక్రమింపజేయబడుతుంది. ఏ కారణము తెలుపకుండా ఏదైనా బిడ్డును అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకం నిలిపివేయు/ వాయిదావేయు / రద్దుచేయు పూర్తి హక్కు అధీకృత అధికారి/ బ్యాంక్ కలిగియున్నారు.
డిఆర్‌టి/ఆర్ఓ ఆఫ్ డిఆర్‌టి /డిఆర్ఎటి/ కోర్టు సమక్షంలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్స్‌తో ముందుకు సాగేందుకు మరియు పొందిన/ పొందబోయే ఆర్డర్/డిక్రీ అమలుతో ముందుకు సాగేందుకు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క హక్కులుకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ లభించే ఏదేని ఇతర పరిష్కారానికి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీచేయడమైనది.
షెడ్యూల్: అమ్మకానికి ఉద్దేశించిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు దిగువ తెలుపబడినవి.

(రూ.లక్షలలో)

| తనఖాపెట్టిన ఆస్తి వివరణ | రిజర్వు ధర | బయానా | ముందస్తు తెలిసిన రుణభారములు |
|---|---|---|---|
| ఎ) జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలో సరూర్‌నగర్ మండలం, లక్ష్మీనగర్ కాలనీ వద్ద గల 29,100 చ.అ.ల బిల్టప్ ఏరియా (స్టిల్ట్ + 4 అప్పర్ అంతస్తులు) మరియు 604 చ.గ.లు లేదా 505 చ.మీ.ల విస్తీర్ణము, సర్వే నెం. 9/1/ఎ ఇ.నెం. 11-9-133/1 (కొత్త) డోర్ నెం. 9-7ఎ (పాత) తో శ్రీ మంజి పటేల్ తండ్రి శ్రీ జేతా పటేల్ పేరున ఉన్న నివాస భవనము. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: అదే ఆస్తి యొక్క భాగము, తూర్పు: రామా ఎంటర్ ప్రైజెస్, పడమర: 30' వెడల్పు రోడ్డు. | 713.00 | 71.30 | లేవు |

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

# అటానమస్ స్టేటస్" సాధించిన

# ఐఐఎంసీ కళాశాల

**ఖైరతాబాద్, జనవరి 13 (నినాదం న్యూస్):** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాల "అటానమస్ స్టేటస్"(స్వయం ప్రతిపత్తి) సాధించి 2025-26 విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ఎక్సలెన్స్‌లో కొత్త యుగంలోకి అడుగు పెట్టనుంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ 1973 నుండి వాణిజ్య శాస్త్రం, మేనేజ్‌మెంట్ మరియు సైన్స్ రంగాలలో విద్యా వైభవానికి ప్రసిద్ధి చెందింది. కళాశాల 1973లో 100 మంది విద్యార్థులతో ప్రారంభమైంది




మరియు ఇప్పుడు కళాశాల యొక్క బలం 1700 మంది విద్యార్థులకు పెరిగింది. కళాశాల బి.కామ్. లో మూడు కోర్సులు (ఆనర్స్ ,కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ అనలిటిక్స్),బి.ఎస్సి.(డేటా సైన్స్) మరియు బి.బి.ఏ. కోర్సులను అందిస్తుంది.ఈ సంస్థ 2023లో 3వ సైకిల్‌లో 3.27 స్కోర్ సాధించి NAAC చే A+" గ్రేడ్ తిరిగి గుర్తింపు పొందింది మరియు ISO ఎడ్యుకేషన్ సర్టిఫైడ్ కళాశాలగా కూడా గుర్తింపు పొందింది. కళాశాలలో పి.హెచ్డి.,యూజీసీ నెట్,సెట్ అర్హతతో అనుభవజ్ఞులైన మరియు అంకితభావం కలిగిన అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది విధులను నిర్వహిస్తూ కళాశాలను విద్యారంగంలో విజయవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 2025-26 విద్యా సంవత్సరం నుండి 10 సంవత్సరాల కాలానికి మా కళాశాలకు "స్వయంప్రతిపత్తి హెూదా" ప్రదాన లేఖను అందించిందని, ఇంతటి విజయాన్ని సాధించినందుకు కళాశాల చైర్మన్ వంగపల్లి విశ్వనాథం ,కళాశాల సెక్రటరీ చల్లా ప్రసన్నకుమార్, ఇతర యాజమాన్య సభ్యులు, ప్రిన్సిపల్ కూర రఘువీర్ ,అధ్యాపక,అధ్యాపకేతర బృందం మరియు ఇతర శ్రేయోభిలాషులు ఆనందోత్సవాలను వ్యక్తపరుస్తూ అందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ మండల అధ్యక్షుడిగా అతేల్లి అనంతరెడ్డి



**చేవెళ్ల, జనవరి13(నినాదం న్యూస్):** చేవెళ్ల బీజేపీ మండల అధ్యక్షుడిగా అతేల్లి అనంత్ రెడ్డి నియమితుల్పైయ్యారు.ఈ మేరకు జిల్లా కమిటీ సభ్యులు ఆయన పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీకి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించి నందుకు, తనకు సహకరించన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా అర్హులకు..

# ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి..

- 4 పథకాలకు దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు
- ప్రతి గ్రామంలో లబ్దిదారుల వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి




**ఖమ్మం, జనవరి 13(నినాదం న్యూస్):** పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, రైతులకు ఇచ్చిన మాట మేరకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, సన్న రకం ధాన్యం క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందించామని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయాలని నిర్ణయించి, ఈ పథకాలకు ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసా 18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామన్నారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పలు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని అన్నారు. పేద ప్రజలకు అత్యంత చేరువయ్యే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలను జనవరి 26 నుంచి అమలు చేయబోతున్నామని అన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని అన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అధికారులు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఎక్కడా పెట్టుబడి సహాయం చేరవద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడికి సహాయం అందేలా చూడాలని అన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ సందర్భంగా 4 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, దీనికి సంబంధించిన విధి విధానాలను క్యాబినెట్ ఆమోదించిందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనలు అధికారులు పక్కాగా అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి తప్పు జరుగడానికి వీలు లేదన్నారు. 4 కార్యక్రమాలకు సంబందించి గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అన్నారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేసేందుకు డేటా చాలా కీలకమని, అధికారులు వివరాలు సరిగ్గా నమోదు చేస్తేనే ఈ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని, అధికారులు జాగ్రత్తగా పని చేయాలని అన్నారు. మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజన, ఇతరులకు బ్యాంకులలో రుణాలు కూడా అందడం లేదని , దీనిని పరిష్కరించాలని అన్నారు. గతంలో దళిత బంధు వంటి పథకాలు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో కాకుండా రెండో విడతలో జారీ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.టి.డి.ఏ. పి.ఓ.బి. రాహుల్, ఖమ్మం సీపీ సునీల్ దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జగన్ నాయక్



**మహేశ్వరం, జనవరి 13 ( నినాదం న్యూస్):** భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ విస్లావత్ జగన్ నాయక్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని చైర్మన్ జగన్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో, సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని చైర్మన్ జగన్ నాయక్ యువతను కోరారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని చైర్మన్ జగన్ నాయక్ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పి. జోజి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ నరేష్ కుమార్, సంగారెడ్డి ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ రామావత్ పూల్య నాయక్, తెలంగాణ రాష్ట్ర గోర్ బంజారా సేవా సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ అభిమానులు పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగ భాగ్యాల భోగి

- ఇంటింటా చిన్నారులకు భోగి పండ్ల వేడుకలు
- ముగ్గులు, గొబ్బెమ్మలు, నవధాన్యాలతో ముస్తాబు
- ఇంటి లోగిళ్ళలో ముగ్గుల తోరణాలు



**ఆళ్లపల్లి, జనవరి 13 నినాదం న్యూస్ :** సంక్రాంతి కల భోగ భాగ్యాల భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆళ్లపల్లి మండల వ్యాప్తంగా సోమవారం సాంప్రదాయ సిద్ధంగా భోగి పండుగ వేడుకలు నిర్వహించారు. ప్రకృతి పండుగ సంక్రాంతి సంబరాల్లో మొదటి పండుగ భోగి రోజున తలంటు స్నానాలు చేసి సాంప్రదాయ తెలుగు వస్త్రధారణతో మురిసిపోయారు. మహిళలంతా వేకువజామునే ఇంటి లోగిళ్లను రంగురంగుల ముగ్గులతో శోభయ మౌనంగా తీర్చిదిద్ది భోగి పండుగకు స్వాగతం పలికారు. భోగి భాగ్యాలు అందించే సంక్రాంతి భోగి మంటలతో ప్రారంభమైంది. పురవీధుల్లో భోగి మంటలు వేశారు. భోగి మంటల కాంతిలో పల్లెలు నూతన క్రాంతిని సంతరించుకుంది. మర్కోడు గ్రామంలో ఇంటింటా చిన్నారులకు భోగి పండ్ల వేడుకలు నిర్వహించారు.

MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
**CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.**

**డిమాండ్ నోటీసు**

భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466 (E) తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ- 680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి ఇతర విషయాలతో పాటు నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు సదరు రుణగ్రహీతలకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీస్ పంపిన తేది/ బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | మేదరి మంగ, మేదరి రాజేందర్/ MLAP0109032001/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505188, పి.ఓ కమాన్‌పూర్, పెద్దపల్లి జిల్లా, కమాన్‌పూర్ మండలం, నాగారం గ్రామం వద్ద 520 చ.అ.ల ఏసిసి ఫ్లింత్ ఏరియా 200.00 చ.గ.ల విస్తీర్ణముతో డోర్ నెం. 1 81. సరిహద్దులు: తూర్పు: మేదరి శ్రీనివాస్ ఇల్లు, పడమర: పంతకాని రవి ఇల్లు, దక్షిణం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు. | 13-12-2024 | 18-12-2024 & Rs.432020/- |
| 2 | సులోచన కొడముంజ, కొడముంజ బాలరాజు/ MLAP0109012584/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505466, పి.ఓ కట్కూర్, సిద్దిపేట జిల్లా, అక్కన్నపేట మండలం, కట్కూర్ గ్రామం వద్ద 216.00 చ.గ.లు లేదా 180.57 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము, 388.5 చ.అ.ల ఫ్లింత్ ఏరియా మరియు 172.84 చ.గ.లు లేదా 144.49 చ.మీ.ల ఖాళీ భూమి కలిగిన, 43.16 చ.గ.లు లేదా 36.08 చ.మీ.ల విస్తీర్ణానికి ఇ.నెం. 4 7/9. సరిహద్దులు: తూర్పు: మరపల్లి యాదయ్య ఇల్లు, పడమర: సిసి రోడ్డు, దక్షిణం: మరపెల్లి దేవయ్య ఇల్లు, ఉత్తరం: బొజ్జ వెంకయ్య ఇల్లు. | 13-12-2024 | 18-12-2024 & Rs.511970/- |
| 3 | మిట్టపల్లి స్వరూప మిట్టపల్లి గంగరాజు, మిట్టపల్లి అనిల్/ MHL01090021698/ కరీంనగర్ | తెలంగాణ, పిన్-505172, పి.ఓ పెద్దపల్లి శివారు, పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి టౌన్ మరియు మండలం, రంగంపల్లి గ్రామం వద్ద పిటిఐఎన్ నెం. 1172500788, 414.06 చ.అ.ల ఏసిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా మరియు 41.25 చ.అ.ల ఏసిసి టాయిలెట్ల ఏరియా, 68.75 చ.మీ.లకు సమానమైన 82.22 చ.గ.ల మొత్తం ఏరియా, జిపి ఇ.నెం. 3 49/8/ఎ, కోడ్ నెం. 2016012 గల ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: కదారి బాలకృష్ణ ఇల్లు, పడమర: ప్రస్తుత రోడ్డు, దక్షిణం: మిట్టపల్లి విరేష్ బాబు ఇల్లు, ఉత్తరం: మచ్చ మహేందర్ ఇల్లు. | 14-12-2024 | 18-12-2024 & Rs.423821/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు, ధరలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.

**తేది: 14.01.2025, ప్రదేశం: తెలంగాణ** — **సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate

**ARM బ్రాంచ్,** గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, MCH నెం. 10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం.85, సర్వే నెం.625, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500 026, ఇ-మెయిల్: cb2752@canarabank.com. ఫోన్: 040-27725283, 040-27725285

**అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదవబడుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

**ధరావత్తును తేది.28.01.2025న సా॥ 05.00ని లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను**

స్థిరాస్తి యొక్క వివరాలు మరియు వివరణ

లాట్ 1 : శ్రీరామ వాసుదేవ్ పేరున ఉన్న తెలంగాణ రాష్ట్రం, వరంగల్ పట్టణం, జిల్లా, హసన్‌పర్తి మండలం, శ్రీసాయి శివాని జూనియర్ కాలేజ్ దగ్గర, భీమారం గ్రామం, వెంకటేశ్వర కాలనీ దగ్గర, సర్వే నెం.611 లోని ప్లాట్ నెం.5, 6 & 7 2-424 (పాత) నెం.55-2-813 (క్రొత్త) లోని భూమి మరియు భవనం యావత్తు.
**రిజర్వు ధర : రూ. 51,35,000/- బయానా : రూ. 5,13,500/-**

లాట్ 2 : శ్రీ ఎం. చిరంజీవికి చెందిన తెలంగాణ రాష్ట్రం, వరంగల్ పట్టణం, జిల్లా, హన్మకొండ మండలం, వడ్డేపల్లి గ్రామం, తేజా ఇంటర్నేషనల్ స్కూల్, పరిమళ కాలనీ దగ్గర సర్వే నెం.34/1 లోని ఖాళీ ప్లాట్ నెం.437 లోని భూమి యావత్తు.
**రిజర్వు ధర : రూ. 64,00,000/- బయానా : రూ. 6,40,000/-**

లాట్ 3 : ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలో వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.156/ఎ లోని జిఆర్ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీ లోని ప్లాట్ నెం.లు 22, 23, 24, 25 & 26 లోని 1050 చ.గ.ల విస్తీర్ణపు ఖాళీ ప్లాట్.
**రిజర్వు ధర : రూ. 73,50,000/- బయానా : రూ. 7,35,000/-**

లాట్ 4 : ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలో వెలుగుమట్ల రెవెన్యూ గ్రామం సర్వే నెం.156/ఎ లోని 232.50 చ.గ.ల విస్తీర్ణపు సైట్ లోని జిఆర్ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీ లోని ప్లాట్ నెం.15 నిర్మితమైన 260 చ.అ.ల సిసి రూఫ్ హెడ్ రూమ్ నివాసిత డూప్లెక్స్ భవనం మరియు 1477.92 చ.గ.ల ఆర్‌సిసి రూఫ్ మొదటి అంతస్తు, 1168.96 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ గల నివాసిత భవనం.
**రిజర్వు ధర : రూ. 50,90,000/- బయానా : రూ. 5,09,000/-**

లాట్ 5 : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు & జిల్లా, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.156/ఎ లోని 232.50 చ.గ.ల విస్తీర్ణపు సైట్ లోని జిఆర్ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్ నెం.29లో నిర్మితమైన 260 చ.అ.ల జిసి రూఫ్ హెడ్ రూమ్ నివాసిత డూప్లెక్స్ భవనం మరియు 1477.92 చ.గ.ల ఆర్‌సిసి రూఫ్ మొదటి అంతస్తు, 1168.96 ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ గల నివాసిత భవనం.
**రిజర్వు ధర : రూ. 45,25,000/- బయానా : రూ. 4,52,500/-**

లాట్ 6 : ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు, వెలుగుమట్ల రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.156/ఎ లోని 232.50 విస్తీర్ణపు సైట్ లోని జిఆర్ఆర్ శ్రీనివాసం గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్ నెం.8లో నిర్మితమైన 260 చ.అ.ల హెడ్ రూమ్ మరియు మొదటి అంతస్తులో 1150.40 చ.అ.లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 983.04 చ.అ.లు కలిగిన డూప్లెక్స్ ఇంటితో సైట్.
**రిజర్వు ధర : రూ. 44,86,000/- బయానా : రూ. 4,48,600/-**

లాట్ 7 : సర్వే నెం.272 మరియు 273లోని (333.33 చ.గ.ల విస్తీర్ణంతో శ్రీమతి కె.కళావతికి చెందిఉన్న అనుబంధ భూమిలో డెవలప్‌మెంట్‌కు గాను కేటాయించగా వచ్చిన ఒక ప్లాట్ వాటాను శ్రీ జి.రామారావు కు అమ్మినారు) 333 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.17పై నిర్మితమైన 666.33 చ.గ.లలోని 32.60 చ.గ.ల అవిభాజ్య వాటాతో 100 చ.అ.ల కారు పార్కింగ్ ఏరియాతో పాటు కామన్ ఏరియా, 1365 చ.అ.ల బిల్టప్ ఏరియాతో చంద్ర హైట్స్ లోని నెం.302 గల ఫ్లాట్ యావదాస్తి.
**రిజర్వు ధర : రూ. 51,50,000/- బయానా : రూ. 5,15,000/-**

లాట్ 8 : ఖమ్మం జిల్లా (శ్రీ గుర్రం ప్రకాష్ చే కొనుగోలు చేయబడిన 1067 చ.గ.ల విస్తీర్ణపు ఆస్తి) ఖమ్మం జిల్లా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలో, ఖానాపురం హవేలి, ద్వారకా నగర్ వద్ద 1067 చ.గ.లలోని 34.43 చ.గ.ల అవిభాజ్య వాటా భూమితో ఆవరణలోని స్టిల్ట్‌లో మార్క్ చేయబడిన కారు పార్కింగ్ ఏరియాతో కామన్ ఏరియా కలిపి 1419 చ.అ.ల బిల్టప్ ఏరియా, సర్వే నెం.279లో ప్లాట్ నెం.37పై మున్సిపల్ కార్పొరేషన్ నెం.7-3-301/3/201 గల డిజ్నీ హిల్స్ లోని 2వ అంతస్తుపై ఫ్లాట్ నెం.201.
**రిజర్వు ధర : రూ. 40,33,000/- బయానా : రూ. 4,03,300/-**

లాట్ 9 : వై.ప్రసాద్ రావు, తండ్రి శౌరి పేరున ఉన్న మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి మండలం, పాత సఫిల్‌గూడ, వెంకటేశ్వర నగర్ ఎక్స్‌టెన్షన్ సర్వే నెం.334, ప్లాట్ నెం.32, ఇం.నెం.30-265/8/5/1, శ్రీ బాలాజీ టవర్స్, 5వ అంతస్తు, ఫ్లాట్ నెం.506/ఇ గల నివాసిత ఫ్లాట్ యావత్తు.
**రిజర్వు ధర : రూ. 21,25,000/- బయానా : రూ. 2,12,500/-**


లాట్ 10 : ఎస్ఆర్ఓ ఏలూరులో సేల్ డీడ్ నెం.2876/2008 ప్రకారం కవర్ చేయబడిన ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, పెదపాడు మండలం, దుగ్గిరాల గ్రామం మరియు గ్రామ పంచాయతి, పశ్చిమ గోదావరి పోలీస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వద్ద 266.60 చ.గ.లు లేదా 222.91 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెం.517/3 లోని ప్లాట్ నెం.87 గల ఖాళీ ప్లాట్ యావత్తు.
**రిజర్వు ధర : రూ. 19,00,000/- బయానా : రూ. 1,90,000/-**

బ్యాంకుకు తెలిసినటువంటి ఎటువంటి రుణ భారములు లేవు. అయినప్పటికీ బిడ్డర్లు రుణ భారములు మరియు ఆస్తి యొక్క టైటిల్ మొదలైనవి మరియు ఇ-వేలంలో పాల్గొనుటకు సంబంధించి తమకుతాముగా తనిఖీ చేసుకోగలరని గమనించగలరు.
అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ : **https://baanknet.com/eauction-psb/x-login** లో అందజేయబడిన ఇ-వేలం లింక్‌ను రెఫర్ చేయగలరు, అధీకృత అధికారి, **ARM బ్రాంచ్, కెనరా బ్యాంక్,** ఫోన్ నెం.040-27725283, 27725285 పై ఏదైనా పనిదినమున కార్యాలయ పనివేళల్లో సంప్రదించగలరు.

**తేది: 08.01.2025**
**ప్రదేశము : హైదరాబాద్**
**అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

# జాతీయ పసుపు బోర్డు ఇందూర్‌లోనే..

- తొలి పసుపు బోర్డు చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి
- నేడు పర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న ఎంపీ అరవింద్






**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్):** మూడు దశాబ్దాల పసుపు రైతులు చేస్తున్న పసుపు బోర్డు ఏర్పాటు ఉద్యమానికి కేంద్రం తలొగ్గింది. 2023లో మహబూబ్ నగర్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ పసుపు బోర్డు ప్రకటించిన మోడి దానిని నిజామాబాద్ జిల్లాలోనే ఏర్పాటుకు అంగీకరించారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడి పసుపు బోర్డును ఇందూర్ లో ఏర్పాటుకు అంగీకరించడంతో పాటు దానికి చైర్మన్‌ను నియామకంతో పాటు సంక్రాంతి కానుకగా బుధవారం ప్రారంభానికి ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు అంశాన్ని ఎత్తుకుని 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన విషయం తెల్సిందే. ఆనాడే తాను గెలిచిన ఐదు రోజుల్లో పసుపు బోర్డు ప్రకటన చేయకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించి ఎన్నికల బరిలో నిలిచిన విషయం తెల్సిందే. ఎన్నికల సమయంలో 170 మంది రైతులు కూడా పసుపు బోర్డు ఏర్పాటు మద్దతు కోసం పోటీ చేసి నాటి సీఎం కేసీఆర్ కూతురు ఎంపీ కవితను ఓడించిన విషయం విధితమే. ఆనాడు నుంచి పసుపు బోర్డు అంశం రేపుమాపు అంటూ వాయిదా పడుతూ వస్తుంది. 2023లో ఎన్నికల సందర్భంగా తెలంగాణకు వచ్చిన మోడి పసుపు బోర్డును నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏడాది కాలంగా దాని కోసం ఎదురు చూస్తుండగా మహారాష్ట్రకు పసుపు బోర్డు తరలిస్తారని ఊహగానాలు వచ్చాయి. కానీ వాటిని పటాపంచలు చేస్తూ పసుపు బోర్డు ను నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తూ కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశంలో మోడి ప్రకటన చేయడం చకచక జరిగింది. సోమవారం పండుగ పూట ప్రకటన రాగానే సంక్రాంతి నాడే పర్చువల్ గా జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ లో ఏర్పాటయ్యే దానిని స్వయంగా కేంద్ర పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ పర్చువల్ గా ప్రారంభించనున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఏర్పడనున్న జాతీయ పసుపు బోర్డుకు తొలి చైర్మన్ గా ఆర్మూర్ కు చెందిన సీనియర్ బీజేపీ నేత, జాతీయ కార్యవర్గ సభ్యులు పల్లె గంగారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఎక్కడా ఏర్పాటు చేస్తారనేది ఇప్పటి వరకు ప్రకటన రాకపోయినప్పటికీ బోర్డు ఏర్పాటు అనేది ఖాయం కాగా పాలకవర్గం, అధికారుల నియామకాలు కూడా జరుగనున్నాయి. పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతులకు ప్రధానంగా గిట్టుబాటు ధరతో పాటు నూతన వంగడాలతో సాగు, ఎగుమతులు, దిగుమతులకు ఆస్కారం ఏర్పడనుంది.

## సంపాదకీయం



### ప్రకృతితో కలసి నడవడమే

# సంక్రాంతి పరమార్ధం !

మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్క రూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెపూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయ వాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది. శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాం తికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించు కుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదా యంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మ లను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడు తుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదా యాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమా సంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగు చ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి. చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ ప్రక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది.అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరా ధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

# నదీస్నానం ఎంతో మంచిది



సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్యా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శుభముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు.సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశుసంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను రంగురంగుల కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

### రైతుల జీవితాలను మార్చే సాంకేతికత

# డిజిటల్ అగ్రికల్చర్ మిషన్

డిజిటల్ విప్లవాన్ని వ్యవసాయానికి విస్తరించడం ద్వారా, ఆర్థిక వ్యవస్థలోని క్లిష్టమైన రంగాలకు వినూత్న, సాంకేతి కతతో నడిచే పరిష్కారాలలో ప్రపంచంలో అగ్ర స్థానాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని మనదేశం లక్ష్యంగా పెట్టు కుంది. రైతులకు ఆదాయ మద్దతును పెంచడం ద్వారా రైతుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాలు, దేశంలో వ్యవసాయం వేగంగా, విస్తృతంగా అభివృద్ధి చెందడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది. అందులో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ఒకటి. డిజిటల్ గుర్తింపు, సురక్షిత చెల్లింపులు, లావా దేవీలు దేశంలోని డిజిటల్ విప్లవానికి కొత్త బాటలు వేశాయి. ఇటీవలి సంవత్సరాల్లో పాలన తీరును, సేవా పంపిణీ వ్యవస్థను గణనీయంగా మార్చాయి. ఈ పురోగతి ఆర్థిక, ఆరోగ్య సంరక్షణ, విద్య, రిటైల్‌తో సహా వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతున్న డిజిటల్ విస్తారిత వ్యవస్థకు మార్గం సుగమం చేసింది. పౌర కేంద్రీకృత డిజిటల్ పరిష్కారాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపింది. ఈ పరివర్తన క్రమం లోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన గత సెప్టెం బర్ నెల 2వ తేదీన జరిగిన కేంద్ర మంత్రివర్గ కమిటీ గణనీ యమైన ఆర్థిక వ్యయం రూ.2,817 కోట్లతో 'డిజిటల్ అగ్రికల్చర్ మిషన్'కు ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 1,940 కోట్లు.

**ఒకే గొడుగు కిందకు అన్ని కార్యక్రమాలు:** డిజిటల్ వ్యవసాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి వివిధ కార్యక్రమాలను ఒకే గొడుగు కిందకు తెచ్చే పథకంగా డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ను రూపొందించారు. వీటిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ), డిజిటల్ జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (డీజీసీఈఎస్)ని అమలు చేయడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా, పరిశోధనా సంస్థల ద్వారా ఐటీ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి. ఈ పథకం రెండు మూల స్తంభాలపై రూపొందించారు.. అగ్రిస్టాక్, కృషి డెసిషన్ సపోర్ట్ సిస్టం, అదనంగా ఈ మిషన్ 'సాయిల్ ప్రొఫైల్ మ్యాపింగ్'ను కలిగి ఉంది. వ్యవసాయ రంగానికి సకాలంలో నమ్మదగిన సమాచారాన్ని అందించడా నికి రైతు కేంద్రిత డిజిటల్ సేవలను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**అగ్రిస్టాక్:** కిసాన్ కి పెహచాన్ సేవలు, పథకం అమలు వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి రైతు కేంద్రీకృత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ)గా రూపొందించారు. ఇది మూడు కీలక భాగాలను కలిగి ఉంటుంది. రైతుల రిజిస్ట్రీ, జియో-రిఫరెన్స్ గ్రామ మ్యాప్‌లు, సాగు అయ్యే పంట రిజిస్ట్రీ. అగ్రిస్టాక్ కీలకమైన అంశం ఏమిటంటే రైతులకు విశ్వసనీయమైన డిజిటల్ గుర్తింపుగా ఉపయోగపడే ఆధార్ కార్డ్ మాదిరిగానే 'రైతు ఐడీ'ని ప్రవేశపెట్టడం. రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల రూపొందించి, నిర్వహించే ఈ ఐడీలు భూమి రికార్డులు, పశువుల యాజమాన్యం, పంట సాగు, పొందే ప్రయోజనాలతో సహా వివిధ రైతు సంబంధిత డేటాకు అనుసంధానం అయి ఉంటుంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖతో 19 రాష్ట్రాలు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వా మ్యం ద్వారా అగ్రిస్టాక్ అమలు పురోగమిస్తోంది. రైతు ఐడీల రూపకల్పనకు, డిజిటల్ క్రాప్ సర్వేను పరీక్షించడానికి ఆరు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ (ఫరూఖాబాద్), గుజరాత్ (గాంధీనగర్), మహారాష్ట్ర (బీడ్), హర్యానా (యమునా నగర్), పంజాబ్ (ఫతేగఢ్ సాహిబ్), తమిళనాడు (విరుధ్‌నగర్) పైలట్ ప్రాజెక్టులు చేపట్టారు.

**ముఖ్య లక్ష్యాలు:** మూడేళ్లలో 11 కోట్ల మంది రైతులకు డిజిటల్ గుర్తింపులను రూపొందించడం (2024-25 ఆర్థిక సంవత్సరంలో 6 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 3 కోట్లు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో 2 కోట్లు). 2024-25 ఆర్థిక సంవత్సరంలో 400 జిల్లాలు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో అన్ని జిల్లాలను కవర్ చేస్తూ రెండేళ్ళలో దేశవ్యాప్తంగా డిజిటల్ క్రాప్ సర్వేను ప్రారంభించడం. కృషి డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ (డీఎస్ఎస్) అనేది పంటలు, నేల, వాతావరణం, నీటి వనరులపై రిమోట్ సెన్సింగ్ డేటాను సమగ్ర భౌగోళిక వ్యవస్థకి అనుసంధానిస్తుంది. మట్టి ప్రొఫైల్ మాపింగ్ మిషన్ కింద దేశంలోని వ్యవసాయ భూమిలో దాదాపు 142 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో 1:10,000 స్కేల్ తో పూర్తి భూ సారం లక్షణాల చిత్రపటాన్ని రూపొందించడాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నారు. సుమారు 29 మిలియన్ హెక్టార్ల మట్టి ప్రొఫైల్ సమాచార నిధి ఇప్పటికే పూర్తయింది.

**ఉపాధి కల్పన:** డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కింద, డిజిటల్ జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (డీజీసీఈఎస్) వ్యవసాయ ఉత్పత్తి ఖచ్చితత్వాన్ని పెంపొందించడానికి ఖచ్చితమైన దిగుబడి అంచనాలను అందించడానికి పంట కోత ప్రయోగాలకు ఉపయోగిస్తారు. ఈ మిషన్ వ్యవసాయంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందని, దాదాపు 2,50,000 మంది శిక్షణ పొందిన స్థానిక యువతకు, కృషి సఖిలకు అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నారు. డేటా అనలిటిక్స్, ఏఐ, రిమోట్ సెన్సింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా, ఈ మిషన్ రైతులకు- ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, సలహాలు ఇవ్వడంతోపాటు అన్ని రకాల సేవలను అందిస్తారు.

**మిషన్ ప్రయోజనాలు:** సేవలు, ప్రయోజనాలు అందుబా టులోకి రావడంతో పాటు, రాతపనిని తగ్గించడం, వ్యక్తిగతం గా సందర్శించే అవసరం తగ్గించడం కోసం డిజిటల్ ప్రమాణీకరణ జరుగుతుంది. పంట విస్తీర్ణం, దిగుబడిపై ఖచ్చితమైన డేటా ద్వారా ప్రభుత్వ పథకాలు, పంటల బీమా, రుణ వ్యవస్థలలో మెరుగైన సామర్థ్యం, పారదర్శకత. మెరుగైన విపత్తు ప్రతిస్పందన, బీమా క్లెయిముల కోసం క్రాప్ మ్యాప్ రూపకల్పన, పర్యవేక్షణ కలిగి ఉంటుంది. డిజిటల్ మౌలిక వ్యవస్థ ద్వారా అన్ని విభాగాల నుంచీ లాభం చేకూరేలా చూడటం, పంట ప్రణాళిక, ఆరోగ్యం, తెగుళ్ల నిర్వహణ, నీటిపారుదల కోసం తగిన సలహా సేవలను అందిస్తారు.

**డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాల భాగస్వామ్యంతో వచ్చే మూడేళ్లలో వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిపిఐ)ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ఈ సంవత్సరం 400 జిల్లాలకు ఖరీఫ్ కోసం డిజిటల్ పంట సర్వేతో రైతులు, వారి భూములను దీని పరిధిలోకి తెస్తారు. 6 కోట్ల మంది రైతులు, వారి భూముల వివరాలతో రిజిస్ట్రీలను తాజా సమాచారంతో నింపుతారు. యూనియన్ బడ్జెట్ 2023-24 గతంలో వ్యవసాయం కోసం డీపీఐని ప్రవేశపెట్టింది. కేంద్ర డిజిటల్ మౌలిక సదుపాయాలతో ఏకీకృతం చేస్తుంది.

**మరిన్ని పథకాలు:** డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌తో పాటు మొత్తం రూ.14,235.30 కోట్లతో ఆరు ప్రధాన పథకాలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమాలలో 2047 నాటికి ఆహార భద్రత, వాతావరణ స్థితిస్థాపకతను నిర్ధారించే లక్ష్యంతో క్రాప్ సైన్స్ కోసం రూ.3,979 కోట్లు, విద్యార్థులు, పరిశోధకులకు మద్దతుగా వ్యవసాయ విద్య, నిర్వహణ, సామాజిక శాస్త్రాలను బలోపేతం చేయడానికి రూ. 2,291 కోట్లు ఉన్నాయి. రూ.1,702 కోట్లు సుస్థిరమైన పశుసంపద, డెయిరీ ద్వారా ఆదాయాన్ని పెంచడానికి కేటాయించగా, ఉద్యానవనాల నుండి ఆదాయాన్ని పెంచడానికి హార్టికల్చర్ స్థిర అభివృద్ధి కోసం రూ.1,129.30 కోట్లు కేటాయించారు. అదనంగా, కృషి విజ్ఞాన కేంద్రాన్ని బలోపేతం చేయడానికి రూ.1,202 కోట్లు, సహజ వనరుల నిర్వహణ కోసం రూ.1,115 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ సమగ్ర విధానాలు భారతదేశ వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, సామర్థ్యం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటాయి. దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతుల జీవితాలను మార్చగలవు.

**- జనక మోహన రావు దుంగ, ఫోన్: 8247045230**

### మకర సంక్రాంతితో

# ఉత్తరాయణం ప్రారంభం



పుణ్యాకార్యాలకు ఆరోజు మంచిదని నమ్మకం

హిందువుల పండుగలలో ముఖ్యమైనది..తెలుగువారికి అతి పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈ రోజు సూర్యుడు తన దిశను దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు మార్చుకుంటాడు. ఉత్తరాయణం మొదలయ్యే ఈ సమయం దేవతలకు రాత్రి పూర్తై సూర్యోదయం అయ్యే సమయం. దేవతలు నిద్రలేచే ఈ సమయాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఇంత విశేషమైన రోజు చేసే స్నానం, దానం అనంత ఫలితాన్ని అందిస్తాయి. ఈయేడు మకర సంక్రాంతి జనవరి 14 మంగళవారం వచ్చింది. ఈ రోజు స్నానం, దానం చేసేందుకు పుణ్యకాలంగా భావిస్తారు. జనవరి 14 మంగళవారం మకర సంక్రాంతి - ఉత్తరాయణం ప్రారంభం కానుంది. పాడ్యమి తిథి - మంగళవారం రాత్రి 3.28 నిముషాలవరకూ ఉంది..అంటే తెల్లవారితే బుధవారం శ్రీరామచంద్రుడి నక్షత్రం అయిన పునర్వసు ఉదయం 10.52 వరకు ఉంది. మృత ఘడియలు ఉదయం 8.28 నుంచి 10.03 వరకు ఉన్నాయి తిరిగి రాత్రి తెల్లవారుజామున 4.43 నుంచి 6.20వరకు ఉంటాయి. దుర్ముహూర్తం ఉదయం 8.51 నుంచి 9.35 వరకు తిరిగి రాత్రి 10.49 నుంచి 11.41 వరకు ఉంటుంది. సూర్యోదయం ఉదయం 6.38 ,సూర్యాస్తమయం సాయంత్రం 5.40 సూర్యోదయానికి ముందే స్నానమాచరించి..సూర్యభగవానుడికి అర్ఘ్యం విడిచిపెడతారు. వర్జ్యం, దుర్ముహూర్తం లేని సమయంలో పెద్దలకు తర్పణాలిస్తారు. పెద్దలను పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు పెద్దలను పూజించాల్సిన పుణ్యకాలం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఉంటుందని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మకర సంక్రాంతిని విశేషంగా జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో , విభిన్న సంప్రదాయాలను అనుసరించి పండుగ చేసుకుంటారు. ఈ రోజు పిండివంటలు ఇరుగు పొరుగు పంచుకుం టారు. శక్తికొలది దానాలు చేస్తారు. చలికాలం కావడంతో దుప్పట్లు, దుస్తులు దానం చేస్తారు. వీటితో పాటూ పిండి వంటలు, నువ్వులు, లడ్డూలు పంచిపెడతారు. ఏడాది మకర సంక్రాంతికి ఓ రోజు ముందు భోగి నుంచి కుంభమేళా ప్రారంభమవుతోంది. సంక్రాంతి పర్వదినం, కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం లో స్నానమాచరించేందుకు భక్తులు పోటీపడతారు. సాధారణంగా సంక్రాంతి రోజు నదీస్నానం ఉత్తమం.. అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా జరిగే ప్రదేశాల్లో నదీస్నానం ఆచరించడం మరింత పుణ్యఫలం అని పండితులు చెబుతున్నారు. మకర సంక్రాంతి రోజు సూర్య భగవానుడు తన దిశను మార్చునే సమయంలో శని దేవుడి గృహంలో సంచరిస్తాడని చెబుతారు. సూర్యుడి తనయుడు శని. మకర సంక్రాంతి రోజు శనిని పూజించడం ద్వారా గ్రహదోషాలు తొలగిపోతాయని..అందుకే ఈ రోజు నదీ స్నానం ఆచరించిన తర్వాత సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడంతో పాటూ శని భగవానుడిని స్మరించాలని చెబుతారు. నువ్వులు దానం చేయడం, నువ్వులతో చేసిన పిండివంటలు పంచిపెట్టడం ఈ కోవకే చెందుతుంది.



# భగవంతుడికి కృతజ్ఞతగా ఉండాలి

సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజే సంక్రాంతి. దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పాయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోప స్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధప డుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్థన... దేవుడి మీద, నమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. కృతజ్ఞతతో మెలగాలి. దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కె లు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుద్దేశ్యం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేవుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహ రిస్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు. తెలివి తేటలు, ప్రతిభతో మనిషి వాటిని సాధించుకోవాలి. 'దేవుడా నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలని మొక్కుకుంటే ఫలితం ఉండ దని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి. గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభా వాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మనుషులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించడానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్థన చేయడం కూడా అలాంటివే.

# జాడ్యాలను వదులుకోవాలి: సంక్రాంతి ఉత్తేజానికి ప్రతీక

పల్లె, పట్నం తేడా లేకుండా ప్రజలందరూ మూడు రోజుల పాటు ఉత్సాహంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి. ప్రతి లోగిలి ఇప్పటికే రంగుల క్రాంతిని సంతరించుకోగా.. భోగి పండుగతో అసలు పర్వదినం ప్రారంభం కానుంది. సూర్యుడు దక్షిణాయంలో ఉండే చివరి రోజుగా భోగిని చెప్పుకొంటారు. ఈ ఏడాది భోగికి మరో విశిష్టత సైతం ఉంది. సోమవారం, పుష్య మాసం, పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో ఈ రోజుని శివ ముక్కోటిగా పండితులు చెప్పుకొంటున్నారు. 110 ఏళ్లకోసారి ఈ అద్భుత కలయిక వస్తుందంటున్నారు. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఈ భోగి నాడు ఆవు పేడతో చేసిన పిడకలు, నెయ్యితో పాటు ఇంట్లోని పాత కలప వస్తువులతో వేసే భోగి మంటల్లో మనలోని దుర్గుణాలు సైతం వేసి ఈ సంక్రాంతి నుంచి మనలో ప్రగతి క్రాంతి వెల్లివిరియాలని కోరుకుందాం. ప్రస్తుతం యువతను పెడదోవ పట్టిస్తున్న జాఢ్యాల్లో మద్యం, ధూమపానం, మత్తు పదార్థాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఏడాది భోగి మంటల్లో మనలోని చెడు వ్యసనాలన్నీ వేసి దహనం చేయాలి. గత ఏడాది ఉమ్మడి జిల్లాలో అక్రమ మద్యం, గంజాయి పట్టుకున్న ఘటనలు సుమారు 500 పైగా చోటు చేసుకున్నాయి. జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు ఈ గణాంకాలే నిదర్శనం. ఇటువంటి వాటిని ఈ ఏడాది నుంచే దూరం చేసుకుందాం. ప్రస్తుతం సమాజంలో ప్రజలను పట్టి పీడిస్తున్న మరో జాఢ్యం సెల్‌ఫోన్. ప్రజలందరూ రోజులో ఎక్కువ సమయం దీనికే అతుక్కుపోతున్నారు. గడుపుతూ..కుటుంబం, పిల్లలు, భవిష్యత్తును దూరం చేసుకుంటున్నారు. దీన్ని వినియోగించే సమయాన్ని చాలా వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది. ఇకపోతే పర్యావరణానికి హాని తలపెడుతున్నప్లాస్టిక్ భూతం వేగంగా విస్తరిస్తుంది. ఇలా నిత్యం టన్ను పైగా ప్లాస్టిక్ వ్యర్థాలు పొగవుతున్నాయి.ఢ

# సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

- **ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు**


**చిత్తూరు, జనవరి13 (నినాదం న్యూస్) :** చిత్తూరు జిల్లా నారావారిపల్లెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ  అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారందరికీ రూ.10,116 చొప్పున కానుక ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ సుఖ సంతోషాలు



కలగాలని ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు చూసి ఆనందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికీ భోగి పండుగ

## గత ఏడాదిలో హతమైన ఉగ్రవాదుల్లో పాకిస్తానీయులే ఎక్కువ : ఆర్మీచీఫ్

**న్యూఢిల్లీ, జనవరి 13 (ఆర్ఎన్ఎ):** గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు



పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ సోమవారం మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు

**హైదరాబాద్, జనవరి 13(నినాదం న్యూస్) :** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.  గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య-మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.

# అనుమతులతో లెక్కలేదు

- **బారులు ఏర్పాటు యధాతథం**
- **గుట్టుచప్పుడు కాకుండా కోడిపందాలకు రెడీ**

**భీమవరం,జనవరి13 (నినాదం న్యూస్) :** సంక్రాంతి  కోడి పందాలకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా భారీగా బరులు రెడీ అయ్యాయి. పందాల నిర్వాహకులు అనుమతుల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా పందాల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వందకుపైగా కీలక బరులు ప్రారంభించడానికి సర్వం సిద్ధమైంది. అయితే ఇప్పటికే రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కోడిపందాల బరులు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చినప్పటికీ అవి ఈ పండుగ సీజన్‌లో ఖచ్చితంగా అమలయ్యే అవకాశాలు లేనట్టు తెలుస్తుంది. పోలీసు యంత్రాంగం కూడా చేతులెత్తేయడంతో పబ్లిక్‌గా బరులు ప్రధాన రహదారుల చెంతనే ఏర్పాటవుతున్నాయి. వీటిని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు సైతం ముందుకు వస్తుండడంతో అధికారులు చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సంక్రాంతి పర్వదినాల ముసుగులో జూద క్రీడల నిర్వహణకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మూడు రోజుల పాటు జోరుగా కోడిపందేలు, జూదాలు నిర్వహించేందుకు పందెం రాయుళ్లు అందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలవ్యాప్తంగా కోడిపందాల నిర్వాహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొబ్బరితోటలు, ఖాళీ ప్రదేశాలను ఎంపిక చేసుకుని అక్కడ ట్రాక్టర్లుతో చదును పనులు చేయిస్తున్నారు. మరోపక్క కోడిపందాలతో పాటు వాటి చెంతనే గుండాటలు ఆడుకునేందుకు రూ.లక్షల్లో అంతర్గత ఒప్పందాలు జరిగిపోతున్నాయని చెబుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందాలు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. గతం కంటే భిన్నంగా జిల్లా వ్యాప్తంగా భారీగా పందెం బరుల ఏర్పాటుకు కూటమి నేతలతో పాటు వైసీపీ నేతలు కూడా ఎవరికి తగిన తీరిలో వారు బరుల ఏర్పాటులో రంగంలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో బరులు నిర్వహిస్తున్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల, కాట్రేనికోన మండలం చెయ్యేరు, ముమ్మిడివరం మండలం కొత్తలంకలతో పాటు ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం, అమలాపురం మండలంలోని అనేక ప్రాంతాలతో పాటు రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల పరిధిలో భారీగా పందెం బరులు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. 216 జాతీయ రహదారిని ఆనుకుని బరులు ఏర్పాటవుతున్నాయి. మరోవైపు సంక్రాంతి సంబరాల పేరిట సెట్టింగులు వేసి ఆ ముసుగులోనే గుండాట, పేకాట, కోడి పందాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడక్కడా తమ ఉనికిని చాటుకునేందుకు ఫ్లెక్సీలు పెట్టి ఫొటోలు తీయడం 'షరా మామూళ్లే'గానే మారింది. మరికొన్ని చోట్ల పోలీసు బందోబస్తు నడుమ బరులను ట్రాక్టర్లతో దున్నేస్తున్నట్టు చేస్తున్నప్పటికీ అవి మొక్కుబడిగానే జరుగుతున్నాయి. బరి ఒకచోట ఉంటే మరోచోట ట్రాక్టర్‌తో దున్నే పనులు చేయడం కనిపిస్తోంది. ఈ సారి మురమళ్లలో భారీ ఏర్పాట్ల నడుమ కోడిపందాలు నిర్వహించడానికి వీఐపీ బరిని సిద్ధం చేస్తున్నారు. కోడిపందాల బరుల వద్ద కొన్నిచోట్ల ఇప్పటికే బెల్టుషాపులు పబ్లిక్‌గా వెలిశాయి. నిబంధనకు విరుద్ధంగా బహిరంగ లిక్కర్ విక్రయాలు పందెం బరుల వద్ద చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పోలీసు యంత్రాంగం కనుసన్నల్లోనే బరులు ఏర్పాటయ్యే విధంగా కూటమి నాయకులు, పోలీసులతో మంతనాలు జరుపుతున్నారు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు ఇష్టం లేకుండా బరులు వేస్తుంటే వాటిని పోలీసులు అడ్డుకునే విధంగా వ్యూహాలు రూపొందించారు.

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

- **పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు**
- **జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల**
- **టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు**

**న్యూఢిల్లీ, జనవరి 13 (నినాదం న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్  ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది.



ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## పండుగ పూట నీటి కష్టాలు

**హైదరాబాద్, జనవరి 13 (నినాదం న్యూస్) :** నగరంలోని పలు ప్రాంతాల్లో  మంగళవారం నుంచి 24 గంటల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఓ ప్రకటనను విడుదల చేసింది. హైదరాబాద్‌కు తాగు నీటిని సరఫరా చేసే మంజీరా ప్రాజెక్ట్ ఫేజ్ -2లో మరమత్తుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు అధికారులు తెలిపారు. కలబ్‌గూర్ నుంచి హైదర్‌నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయామీటర్ పంపింగ్ మెయిల్‌లో పలు చోట్ల భారీగా లీకేజ్‌లు ఏర్పడిందని.. దీనివల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు



వెల్లడించారు. లీకేజ్ మరమత్తులు చేపట్టామని.. దీంతో తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు తెలిపారు. దాదాపు 24 గంటల పాటు.. అంటే ఈరోజు ఉదయం 6 గంటల నుంచి రేపు ఉదయం (జనవరి 14) 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించారు. నీటి సరఫరాలో అంతరాయం నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు సూచనలు చేశారు.

# సందడిగా కైట్ ఫెస్టివల్

**చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు**

**హైదరాబాద్, జనవరి 13(నినాదం న్యూస్) :**సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గాలిపటాలను ఎగురవేస్తారు. వివిధ రకాల పతంగులు ప్రస్తుతం మార్కెట్లలో లభిస్తున్నాయి. ఇక చిన్న పిల్లల జోష్ మామూలుగా ఉండదు. ఇంట్లోని తమ తండ్రి, అన్నలతో కలిసి పిల్లలు కైట్స్‌ను ఎగురవేస్తూ ఆనందిస్తుండగా.. యువత తమ స్నేహితులతో కలిసి పతంగులు ఎగురవేస్తారు.

అలాగే కైట్స్ ఫెస్టివల్‌ను డీజే మోతతో హోరెత్తిస్తుంటారు. మరోవైపు హైదరాబాద్‌లో పతంగుల సందడి మొదలైంది.



సిటీలోని పలు ప్రాంతాల్లో కైట్స్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. డీజే హోరు మధ్య భవనాలపై పతంగులు ఎగురుస్తున్నారు యువత. పోటాపోటీగా పతంగులు ఎగరేస్తూ యువత సందడి చేస్తోంది. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి పతంగులు ఎగిరవేశారు. మరోవైపు హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ జరుగనుంది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటలకు నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో కైట్ ఫెస్టివల్ ప్రారంభమవగా.. దాదాపు 19 దేశాల నుంచి 47 మంది ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. అలాగే14 రాష్ట్రాల నుంచి కైట్ ఫెస్టివల్‌లో 54 మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ పాల్గొంటారు. పతంగుల పండుగకు ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయిలాండ్, కొరియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్స్, తదితర దేశాలకు చెందిన 50 మంది కైట్ ఫ్లైయర్స్ హాజరుకానున్నారు. అలాగే గుజరాత్, పంజాబ్, తమిళనాడు, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 60 మంది క్రీడాకారులు తరలిరానున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కైట్ ఫెస్టివల్ జరుగను.

## కోడి పందాలను ప్రారంభించిన డిప్యూటి స్పీకర్

**విజయవాడ, జనవరి13(నినాదం న్యూస్) :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడి పందేలు నిర్వహిస్తున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లి, రామవరప్పాడు, అంపాపురంలో వీటిని నిర్వహించారు. పల్లెల్లోని బరుల్లోనూ పందేలు ఏర్పాటు చేశారు. వీటిని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. నందిగామ, చందర్లపాడులో ఈ పోటీలు సాగుతున్నాయి. కంచికచర్ల మండలం గండేపల్లి వద్ద టెంట్లు ఏర్పాటు చేసి భారీ ఎత్తున పందేలు నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో  కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు.

## జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు

- **భోగిమంటలు వెలగించిన మంత్రి నాదెండ్ల**

**గుంటూరు, జనవరి13 (నినాదం న్యూస్) :** తెనాలిలోని జనసేన కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.. జనసేన పార్టీ కార్యాలయంలో భోగి మంటలను వెలిగించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. భోగి వేడుకల్లో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఆనందంతో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని



కోరుకుంటున్నాం.. గత నాలుగైదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందన్నారు.. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన 1674 కోట్ల బకాయిలను కోటం ప్రభుత్వం రాగానే వారి ఖాతాలో జమ చేశాము.. రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే వారి ఖాతాల్లో నగదు జమ చెయ్యటం ద్వారా ముందుగానే సంక్రాంతి వచ్చిందని భావన రైతులు వ్యక్తం చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల పట్ల అద్భుతంగా పనిచేసినందుకు గర్వపడుతున్నాం అన్నారు మంత్రి మనోహర్.. 6830 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేయటమే కాక 94 శాతం రైతుల ఖాతాల్లో నగదు చెల్లించాం అన్నారు.. గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వం కేవలం 4000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం సుమారు 70 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. పట్టుదలతో రాబోయే ఐదేళ్లలో రైతాంగం అద్భుతంగా ఉంటారని.. వారికి అండగా నిలబడతామన్నారు.. ఇక, పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు మిత్రులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధితో ముందుకు వెళ్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు..

## కేరళ స్వతంత్ర ఎమ్మెల్యే అన్వర్ రాజీనామా

**తిరువనంతపురం, జనవరి13 (నినాదం న్యూస్) :** కేరళలోని నిలంబూర్ నియోజకవర్గానికి చెందిన స్వతంత్ర ఎమ్మెల్యే పి.వి. అన్వర్ రాజీనామా చేశారు. సోమవారం కేరళ స్పీకర్ ఎ.ఎన్.శ్యాంసీర్‌కి తన రాజీనామా లేఖను అందజేశారు. కోల్‌కతా టిఎంసి నేతలతో సమావేశమైన కొద్ది రోజుల అనంతరం అన్వర్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కేరళలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేస్తానని అన్వర్ చెప్పారు. అయితే టిఎంసి సభ్యత్వాన్ని ఆమోదిస్తున్నారా లేదా అనే వివరాలను వెల్లడించకుండా దాటవేశారు. తన అసెంబ్లీ సీటును కోల్పోవడంతో పాటు ఫిరాయింపుల నిరోధక చట్టం కింద చట్టపరమైన చర్యలను తప్పించుకునేందుకు ఈ వివరాలను వెల్లడించకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన అన్వర్ కాంగ్రెస్‌లో చేరారు. 2005లో కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి కె. కరుణాకరన్‌కి చెందిన డెమోక్రటిక్ ఇందిరా కాంగ్రెస్ (కరుణాకరన్)తో పొత్తు పెట్టుకున్నారు. అనంతరం ఎల్‌డిఎఫ్‌తో చేతులు కలిపారు. అధికార ఫ్రంట్ స్వతంత్ర అభ్యర్థిగా నిలంబూర్ నుండి రెండుసార్లు గెలిచారు.


## భోగి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేశ్



**ఏలూరు,జనవరి13 (నినాదం న్యూస్) :** తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా  పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. సోమవారం మండలంలోని వడ్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న భోగిమంటల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి,  మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇది తొలి సంక్రాంతి పండుగ అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనా కాలంలో జరిగిన చెడును మొత్తం కూటమి ప్రభుత్వం భోగిమంటల్లో వేసి,  తగలబెడుతుందన్నారు. అనంతరం చిన్నారులకు ఆయన భోగి పళ్ళు పోసి, దీవించారు. ఈ సందర్భంగా ఓ బాలుడు మంత్రి చేతికి కోడిపుంజు అందించగా ఆయన పట్టుకుని, తొలిసారి పందెం కోడిని పట్టుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం కే సావరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర మహోత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శించుకుని, భక్తులందరికీ ముత్యాలమ్మ ఆయురారోగ్య,  ఐశ్వర్యాలిచ్చి కాపాడాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆలయ అర్చకులు నిర్వహించిన  ప్రత్యేక పూజల అనంతరం, అమ్మవారికి భారీ గజమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత్‌లో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు

**న్యూఢిల్లీ, జనవరి 13 (నినాదం న్యూస్) :** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ



ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

నినాదం క్లిక్..

## ఇంటి ముంగిట్లో సంక్రాంతి సందడి



ఈ ఫోటోను చూస్తుంటే సంక్రాంతి పండుగ ఉట్టిపడినట్లు కన్పిస్తోంది కదూ... సంక్రాంతి పండుగ అంటేనే ఇంటి ముందు రంగు రంగుల రంగవల్లులు.. డూడూ బసవన్నలు.. గంగిరెద్దుల ఆటలు... సన్నాయిల స్వరాలు ఇలా కన్పిస్తుంటాయి. మూడు రోజుల పాటు ప్రతి పల్లెలో ఇలాంటి సన్నివేశాలు అరుదుగా కన్పిస్తాయి. బోగి పండుగ సందర్బంగా మహాముత్తారం మండలం కేంద్రంలో ఓ ఇంటి ముందు ఆడబిడ్డ ముగ్గులు వేస్తుండగా గంగిరెద్దులోళ్లు వస్తే వాళ్లకు ధాన్యం దానం చేస్తుండగా నినాదం కెమెరా క్లిక్‌మనిపించింది.

**- అజ్మీరా డాకు నాయక్ జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం న్యూస్):**

# సంక్రాంతి తెచ్చింది సందడి

- కులాలకు సాంప్రదాయాలకు మతాలకు అతీతంగా జరుపుకునే పండగ





**మణుగూరు, జనవరి 13(నినాదం న్యూస్) :** ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశించేటప్పుడే మకర సంక్రాంతిగా పరిగణిస్తారు. మకర రాశి నూతన సంవత్సరంలో మొట్టమొదటిసారిగా వచ్చే ఈ పండుకు భారతీయ సంప్రదాయ ప్రకారం అత్యంత విశిష్టత కలిగి ఉంది. ఈ పండుగను కులాలకు సాంప్రదాయాలకు మతాలకు అతీతంగా జరుపుకునే పండగే సంక్రాంతి పండుగ. ఈ పండుగలో ఉన్న విశేషం ఏమిటంటే భారతీయ క్యాలెండర్ ప్రకారం ఏ పండుగ అయినా ఒక రోజుతోనే ముగుస్తుంది. కానీ సంక్రాంతి పండుగ మూడు రోజులు పండగ భారత సంస్కృతిని హిందూ సాంప్రదాయాన్ని వెల్లువిరిచే సంస్కృతిని విరాజిల్లే మకర సంక్రాంతి పండుగ. మొదటిరోజు భోగి పండుగని భోగభాగ్యాలకు అతీతంగా ఉండేదే భోగి పండుగ. రెండవ రోజు మకర సంక్రాంతి సూర్యుడు సంవత్సరం కాలంలో అనేక రాశుల్లో తిరుగుతూ మకర రాశిలోకి ప్రవేశించిన రోజే మకర సంక్రాంతిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఆ రోజు సంవత్సరం అంతా కష్టించి పనిచేసిన రైతుల పంటలు ఇంటికి వచ్చి చేరే సమయమే మకర సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. పండగ సందర్భంగా పల్లెల్లో సందడి సందడిగా ఉంటుంది. సంక్రాంతి పండుగ తో పల్లెల్లో కొత్త వెలుగును నింపుతుంది. కొత్తల్లుళ్లు కొత్త బట్టలు రంగురంగుల ముగ్గులు కొత్త బట్టలతో ఇల్లులన్నీ కళకళలాడిపోతూ మకర సంక్రాంతి సాంప్రదాయంగా జరుపుకున్నారు. ఇక మూడవరోజు కనుము పండగ ఈ పండుగ పశువులను పూజించే పండగ సంవత్సరకాలం రైతుతో కలిసి పనిచేసిన పశువులు రైతుకి ధన ధాన్యాలు తెచ్చి పెట్టిన పండగే కనుమ పండుగ. కనుమ పండుగ రోజు గోవులను పూజించే సాంప్రదాయ బద్ధమైన ఆహారాలను పశువులకు తినిపిస్తూ ఆనందంగా గడుపుతారు. ఈ పండుగను పురస్కరించుకొని పట్టణ ప్రాంతాల్లో ఉన్నవాళ్లంతా పల్లెప్రాంతాలకు వలస వస్తారు. కోడి పందాలు గంగిరెద్దుల సందడి హరిదాసుల కీర్తనలు పిల్లలు గాలి పతంగులు లాంటి చర్యలతో పల్లె వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఎప్పుడు ఇస్రోమని ఉండే పల్లె ప్రాంతాలు ఒక్క సంక్రాంతి పండుగ తోనే పల్లెల్లో వెలుగు నింపి సాంప్రదాయ పద్ధతులతో సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ గ్రామంలో చూసిన పిండి వంటలు గమగమలాడిపోతుంటాయి ఎక్కడ చూసినా సంక్రాంతి పండుగ పాటలు నృత్యాలు డాన్సులతో పల్లె ప్రాంతాలన్నీ సందడి సందడిగా మారిపోయాయి. రకరకాల పిండి వంటలను ఆరగిస్తూ తమ పితృ బంధువులకు తినుబండారాలను సమర్పిస్తారు. సంక్రాంతి పండుగను అన్ని మతాలకు అన్ని కులాలకు అతీతంగా జరుపుకునేదే సంక్రాంతి పండుగ. ఈ పండుగలో కూడా పల్లె ప్రాంతాలు సందడి ఉండే అవకాశం లేకుండా పోయింది. సంక్రాంతి పండుగను స్వాగతించిన ప్రజలకు బ్రహ్మ విష్ణు మహేశ్వర ఈశ్వరుడు లాంటి దైవ బలం సమృద్ధిగా ఉంటుందని నమ్మకం. సంవత్సర కాలమంతా ప్రజలు రకరకాల పనులతో ఉక్కిరిబిక్కిరి కాలం గడుపుతూ ఉంటారు. ఒక్క సంక్రాంతి పండగ తోనే చేసే పనులకు స్వస్తి పలికి శుభకార్యాలు సంతోషాలు తో కుటుంబాలు గడపడం ఇది దేవుడు ఆశీర్వాదంగా పరిగణిస్తారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఇందు కుమార్



**ఆళ్లపల్లి, జనవరి 13 (నినాదం న్యూస్):** సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు ఇనుముల ఇందు కుమార్ అన్నారు. మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అధికారులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి కనుమ పండుగను ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. ఈ పండుగ వేల ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు వెల్లి విరివియాలని సిరి సంపదలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.

## కామ్రేడ్ అనసూయ పార్థివ దేహం మెడికల్ కళశాలకు అప్పగింత



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్) :** ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్నాటి యాదగిరి సహచరి కామ్రేడ్ అనసూయ (78) క్యాన్సర్ వ్యాధితో సోమవారం ఉదయం చనిపోయారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో కామ్రేడ్ అనసూయ పార్థివ దేహానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో విప్లవ నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వనమాల కృష్ణ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కే. రమ మాట్లాడుతూ కామ్రేడ్ కే యాదగిరి జీవిత సహచరిగా జీవితాంతం విప్లవ పార్టీకి సేవలందించిన కామ్రేడ్ అనసూయ కు కమ్యూనిస్టు విప్లవకారులకు ఆదర్శమన్నారు. కామ్రేడ్ యాదగిరి ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, ఎమర్జెన్సీ కాలంలో అజ్ఞాత జీవితంలోకి వెళ్ళినా, కుటుంబ భారాన్ని అనసూయక్క నిర్వహించిందన్నారు. కామ్రేడ్ యాదగిరి సహచరిగానే కాకుండా పార్టీ సభ్యురాలిగా మహిళా సంఘం నాయకురాలిగా విప్లవజమానికి చేదోడు వాదోడుగా ఉందన్నారు. చివరికి చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ వారికి, శరీరాన్ని ప్రభుత్వం మెడికల్ కాలేజీకి ఇచ్చి వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగపడిందన్నారు.సంతాప సభ అనంతరం కామ్రేడ్ అనసూయ కుటుంబ సభ్యులు, బంధువులు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ శ్రేణులు ప్రభుత్వ మెడికల్ కాలేజీ వరకు ర్యాలీగా వెళ్లి కామ్రేడ్ అనసూయ పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎస్ఎల్ పద్మ, వి.ప్రభాకర్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సీఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రవీందర్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు ఎం.నరేందర్, పి.రామకృష్ణ, ఎం.వెంకన్న, ఎం.సుధాకర్, బి.దేవారం డి.రాజేశ్వర్, సాయన్న, గంగన్న, ముత్తెన్న, మల్లేష్, కిషన్, మురళి, సత్యక్క, గోదావరి గణేష్ రమేష్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే నాలుగేళ్లలో..
# 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

- జనవరి 26 నుంచి నాలుగు నూతన కార్యక్రమాల అమలుకు శ్రీకారం
- కూసుమంచిలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో నిర్మించిన గృహ సముదాయ భవనాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, జనవరి 13( నినాదం న్యూస్):** అర్హులైన పేదలకు రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం, ఖమ్మం ఎం.పి. రామసహాయం రఘురాం రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి కూసుమంచిలో 5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణం, దుబ్బతండలో 146.16 లక్షలతో నిర్మించిన గృహ సముదాయాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలో తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరికీ, ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. పేదోడి చిరకాల స్వప్నం గత పదేళ్ల కాలంలో అలానే నిలిచి పోయిందని, 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పరిధిలో 25 లక్షల 60 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామని, ప్రజలు మార్పు కావాలని ఆకాంక్షించి 2023 ఎన్నికల సమయంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు, పేదవాడి చిరకాల ఆకాంక్షను నెరవేర్చె దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా, క్రమశిక్షణ పాటిస్తూ పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే నాలుగు లక్షల 50 వేల ఇండ్లు నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 కు తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం సంబంధించి ఆర్థిక సహాయం గ్రీన్ చానెల్ ద్వారా పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. శంకుస్థాపన చేసిన నమూనా ఇంటిని పండుగ సందర్భంగా ఈ రోజు ప్రారంభిస్తున్నామని తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో తమ ప్రభుత్వం 20 లక్షలకు తగ్గకుండా పేదల కోసం ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఎక్కడా దళారీలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడత లలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల దశకు వచ్చాక లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు, మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. రాష్ట్ర కేబినెట్ నిర్ణయం మేరకు జనవరి 26 నుంచి 4 పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం, రైతు కూలీల కుటుంబాలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభమవుతుందని అన్నారు. అనంతరం మంత్రి కూసుమంచి మండలం దుబ్బతాండ లో రూ. 146.16 లక్షల వ్యయంతో నిర్మించిన 29 ఇండ్లను ప్రారంభోత్సవం చేశారు. ఇండ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతుల కల్పన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పట్టుదలతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. జనవరి 26 నుంచి 4 కొత్త పథకాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, పేదలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా 400 చదరపు అడుగుల స్థలంలో 5 లక్షల రూపాయలతో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని, ప్రతి మండలంలో నమూనా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, పేద ప్రజలకు అందించే 5 లక్షల రూపాయలతో ఇండ్లు పూర్తవుతుందనే విశ్వాసం కల్పించేలా నమూనా ఇల్లు ఉందని అన్నారు.మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన ఇంటి నిర్మాణ పనులను 20 రోజుల వ్యవధిలో నమూనా ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేసిన ఈఈ పంచాయతీ రాజ్ కు అదనపు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి బి. శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సత్తుపల్లి, జనవరి 13 (నినాదం న్యూస్):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సత్తుపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం కాకర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గ్రామానికి చెందిన 70మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతి నగదు పారితోషికం రూ.3,116 పి. హారిక గెల్చుకోగా, రెండవ బహుమతి ఎస్. రేఖ రూ. 2,116, మూడో బహుమతి రూ. 1,116 జి. ధనలక్ష్మి దక్కించుకున్నారు. ప్రత్యేక బహుమతికి ఎంపికైన శిరీషకు రూ. 600 విలువగల చీరెను నిర్వాహకులు బహుకరించారు. విజేతలతో పాటుగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ముగ్గుల పోటీకు న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయిని లక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ పువ్వాళ్ళ మమత, నిర్మల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్రం నాయకురాలు మాచర్ల భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మహిళల మధ్య పరిచయాలు ఏర్పడటమే గాక మహిళా ఐక్యతకు దోహదపడతాయన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం సత్తుపల్లి కస్తూరిరమ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చావా సత్యప్రసాద్, డాక్టర్ తులసి చేతుల మీదుగా నిర్వాహకులు అందజేశారు.




ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, కమిటీ సభ్యులు వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, ఆంగోతు చిట్టెమ్మ, లక్ష్మి రేఖ, వెన్నెల, కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, వేపులపాటి కుమారస్వామి, బండి వేలాద్రి పాల్గొన్నారు.

## రాజా నరేందర్ గౌడ్‌ను సన్మానించిన బీసీటీయూ

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రాంతీయ రవాణా సంస్థ అథారిటీ సభ్యుడిగా నియమితులైన బిసి నాయకులు రాజా నరేందర్ గౌడ్ వారి స్వగృహం లో సోమవారం బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, ఇందల్వాయి మండల బిసిటియు అధ్యక్షులు గంగా మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా గోదాదేవి, రంగనాథ స్వామిల కళ్యాణం






**ఖమ్మం, జనవరి13( నినాదం న్యూస్):** స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మకర సంక్రాంతి ముందు వచ్చే భోగి పండగ రోజున గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు నరికినాధుని రామాచార్యులు సిద్దు అయ్యగారు నిర్వహించారు దేవస్థాన అధ్యక్షులు బొల్లి కొమరయ్య ప్రధాన కార్యదర్శి పురం తిరుపతయ్య కోశాధికారి మల్సూర్ నాయక్ పల్లెబోయిన చంద్రయ్య దండా జ్యోతి రెడ్డి అల్లిక అంజయ్య మేకల వీరన్న బెల్లి కొండలరావు గుగులోతు మణికంఠ అల్లిక వీరబాబు పల్లపు సత్యం అయితనబోయిన వెంకటేశ్వర్లు అంకం రమేష్ ఆకుల వెంకటేశ్వర్లు మరియు భక్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి యాదవులు ఐక్యతతో పోరాడాలి



**ఖమ్మం, జనవరి13(నినాదం న్యూస్):** యాదవుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో మళ్లీ ఐక్యతతో మన హక్కులను సాధించుకోవడానికి పార్టీలకతీతంగా, వర్గాలు రాజకీయాలకతీతంగా పోరాట కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని అఖిల భారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లాఅఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఆవిష్కరించి యాదవుల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించుకున్నారు ఈ చర్చలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రి గొర్రెల పెంపకం దారుల సంఘాలను స్వయం సహాయక సంఘాలుగా మార్చాలని చేసిన ప్రయత్నాన్ని అడ్డుకొని, సమస్యల పరిష్కారం కోసం 2002 ఫిబ్రవరి 4న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కార్యక్రమం లో అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని, ఖమ్మం జిల్లా ను ఆదర్శంగా తీసుకుని ఇతర జిల్లాలో ఉద్యమం చేయడం వలన ప్రభుత్వం దిగి వచ్చిందని, దాని ఫలితంగా 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయడం జరిగిందని, అదే తరహాలో ఈనాటి ప్రభుత్వం చట్టసభలలో గాని, నామినేటెడ్ పదవుల్లో గాని ఎక్కడ యాదవులకు ప్రాధాన్యం ఇవ్వలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాదవుల పెద్ద ఎత్తున ఈనాటి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, కానీ ప్రభుత్వం అవసరానికి వాడుకుని విడిచిపెట్టినట్లుగా ఉందని పలువురు వక్తలు విమర్శించారు. తెలంగాణలోని యాదవుల సమస్యల పరిష్కారం కోసం మళ్లీ ఖమ్మం జిల్లా నుండి ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా త్వరలో కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని, కార్యక్రమానికి మన జిల్లా మంత్రులు ముగ్గురిని కలిసి మన సమస్యల్ని చెప్పి కలెక్టర్ మరియు ఇతర అధికారులకు మెమోరాండములు ఇవ్వాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , అల్లిక అంజయ్య, చంద్రకాని గట్టయ్య , మేకల నాగేశ్వరరావు, పొదిలి భూపతి, పొదిలి తిరుపతిరావు, కాసు మల్లేష్ జాల నరసింహారావు మంచుకొండ ఉపేందర్, పద్మ యాదవ్ బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న బండారి ప్రభాకర్, దుబాకుల వెంకటేశ్వర్లు, చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, తెల్లబోయిన వెంకటరమణ బొల్లు సైదులు, పుల్లారావు మేకల మల్లేష్, తొడేటి లింగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా. శ్రీనివాస్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా ప్రో. డాక్టర్ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి రెగ్యూలర్ సూపరింటెండెంట్ లేకపోవడం ఇంచార్జీగా ప్రొ.డాక్టర్ ప్రతిమా రాజ్ నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. హైద్రాబాద్ లో పనిచేస్తున్న పిల్లలవైద్య నిపుణులు ప్రొఫెసర్ పి. శ్రీనివాస్ ను ఇంచార్జీ సూపరింటెండెంట్ గా నియమించారు. శ్రీనివాస్ రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

## హనుమాన్ నగర్ నూతన కమిటీ ఏర్పాటు



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్) :** నగరంలోని అమ్మ వెంచర్ లో హనుమాన్ నగర్ నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమ్మ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,కాలనీ అభివృద్ధికి పాటు పడాలని సోమవారం జరిగిన సమావేశంలో కొత్త కార్యవర్గంను ఎన్నుకుని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నూతన కమిటీ అధ్యక్షులు గా యెండల కిషన్ , అసోసియేటడ్ అధ్యక్షులు గా మాడవేడి వినోద్ కుమార్, గౌరవ అధ్యక్షులు గా దగ్గుల మధుసూదన్ , ప్రధాన కార్యదర్శి గా బొబ్బిలి కిషన్ , కోశాధికారి గా మహేందర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ గా దొంతుల సందీప్ , ఉపాధ్యక్షులు గా ప్రవీణ్ , సంయుక్త కార్యదర్శులు : రవి, రాజు, శ్రీనివాస్, ఈశ్వర్‌లను ఎన్నుకున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం



## ఘనంగా భోగి వేడుకలు



**మంగపేట, జనవరి 13 ( నినాదం న్యూస్ ) :**
భోగ భాగ్యాలు ఇచ్చే భోగి పండుగను సోమవారం మంగపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలంతా తెల్లవారుజామున లేచి ఒక దగ్గర చేరి ఎంతో ఉత్సాహంగా భోగి మంటలను వేసుకున్నారు. మూడు రోజుల జరిగే సంక్రాంతి వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగ వేడుకలతో ఊరు వాడలా సందడి నెలకొంది . మహిళలు రంగు రంగు ముగ్గులతో తమ ముంగిళ్లను తీర్చిదిద్దారు. గ్రామాలను విడిచి పెట్టి ఉద్యోగ, వ్యాపార పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు సంక్రాంతి పండుగ సందర్భంగా తమ తమ గ్రామాలకు చేరుకోవడంతో మండలంలోని గ్రామాలన్నీ సందడిగా మారాయి. కమలాపురంలోని శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు , అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించి, భోగి మంటలు వేశారు. భోగి మంటలు, సంక్రాంతి పండుగ విశిష్టతను భక్తులకు వివరించారు.

## నేడు హేమచలుడి వరపూజ



**మంగపేట, జనవరి 13 ( నినాదం న్యూస్ ) :**
రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మంగపేట మండలంలోని శ్రీ హేమచల క్షేత్రం( మల్లూరు గుట్ట ) పై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వర పూజ కార్యక్రమం నేడు ( మంగళవారం) నిర్వహించనున్నారు. 2025 మే 12వ తేదీన జరగబోవు స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్ణయించడానికి నేడు ( మంగళవారం) రాత్రి మకర సంక్రమణ సమ యంలో ( రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు ) ఉత్తరాయణ పుణ్యకాలమున స్వామి వారి ఆజ్ఞానుసారం వేద పండితులు అర్చకులచే వరపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. మల్లూరు గ్రామంలోని సంక్రాంతి మండపంవద్ద నిర్వహించబడే ఈ వర పూజ కార్యక్రమానికి మండల ప్రజలే కాకుండా కాక ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి కూడ భక్తులు తరలి వస్తారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి వర పూజ కార్యక్రమానికి ఆలయ ఉద్యోగులు, సిబ్బంది తగిన ఏర్పాట్లను చేస్తున్నారు.

## కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం



**మంగపేట, జనవరి 13 ( నినాదం న్యూస్ ) :**
మండలంలోని కమలాపురంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం, బోరునర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ కృష్ణ గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో కలియుగ వైకుంఠ నాథుని సేవలో తరించిన గోదాదేవి కళ్యాణ వేడుకతో ధనుర్మాస వ్రత పూజలు సోమవారంతో ముగిసాయి. ధనుర్మాస ముగింపు సందర్బ0గా సోమవారం కమలాపురంలోని శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు , అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వర్యంలో, బోరు నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జీడికంటి మధు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శ్రీ కృష్ణ గోదాదేవి కళ్యాణ క్రతువును అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆయా ఆలయాలలో ఉదయం సుప్రభాత సేవ అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ కృష్ణ గోదాదేవి కళ్యాణానికి ఆయా గ్రామాలలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శ్రీ కృష్ణ గోదాదేవి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆయా ఆలయాలలో భక్తులు ఆలపించిన భక్తి గీతాలు, మహిళా భక్తులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. బోరు నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీ కృష్ణ గోదాదేవి కల్యాణ మహోత్సవ వేడుకలకు నర్ర శ్రీధర్, కడియాల సుదర్శన్ నాయుడు, కున్నం వెంకట రెడ్డి, కున్నం కోటి రెడ్డి, కరి వెంకాయమ్మ, బండపెల్లి రవి, మన్నెం నాగేశ్వర రావు, నర్ర సురేష్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే నిరాహార దీక్షలు చేస్తాం

### -రాజీకీయ పార్టీలు కార్మికులను వాడుకుని పట్టించుకోవడంలేదు

### -బిల్ట్ పునరుద్ధరణ పనులను ఖచ్చితంగా అడ్డుకుంటాం

### బిల్ట్ కార్మికులు

**మంగపేట, జనవరి 13 ( నినాదం న్యూస్ ) :**
దశాబ్దాల కాలంపాటు బిల్ట్ ఫ్యాక్టరీలో పని చేసిన తమ సమస్యలను పరిష్కరించకుంటే బిల్ట్ ప్రధాన గేటు ముందు నిరాహార దీక్షలు చేస్తామని బిల్ట్ కార్మికులు హెచ్చరించారు. సోమవారం మండలంలోని కమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు కార్మికులు మాట్లాడుతూ ఈ నెలలో బిల్ట్ పరిశ్రమ స్థానంలోనూతన పరిశ్రమను నిర్మించాలని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. అయితే మందుగా కార్మికులకు రావాల్సిన జీతాలు గ్రాడ్యువిటీ డబ్బులను బిల్ట్ యాజమాన్యం నుంచి ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన బకాయిలను చెల్లించకుండా మరో పరిశ్రమను నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తే ప్రాణాలను పోగొట్టుకోవడానికైనా సిద్దపడి పరిశ్రమ నిర్మాణాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బిల్ట్ ఫ్యాక్టరీ మూత పడుతుందని బీఆర్ఎ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికులను ఆదుకుంటామని, కర్మాగారాన్ని మళ్ళీ తెరిపిం చి ఉపాధి కల్పిస్తామని హామీలు ఇచ్చి 350 కోట్ల సబ్సిడీని ఇస్తామని తెలిపిన ప్రభుత్వం పది సంవత్సరాలు పాలనచేసి కార్మికులకు మొండిచెయ్యి చూపారని ఆరోపించారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రె స్ ప్రభుత్వం సైతం కర్మాగారాన్ని తెరిపిస్తామని, కార్మికులను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా నష్టపోయిన కార్మకులను ఆదుకునేందుకు ముందుకు రాకపోవడం బాధాకరం అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో హామీలను ఇచ్చి,కార్మికులను ఓటు బ్యాంకు గా వాడుకుని అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికులను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనేకార్మికులకు జరిగిన అన్యాయంపై బిల్ట్ యాజమాన్యాన్ని, జేఏసీ నాయకులను పిలిచి సమస్య పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో బిల్ట్ స్థానంలో నూతన పరిశ్రమ కోసం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని తెలిపారు. త్వరలో బిల్ట్ ప్రధాన గేటు ముందు నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బత్తుల వెంకటనారాయణ, గుల్లగట్టు విజయరావు, గూడ యాదగిరి, పంజాల సత్యనారాయణ, ముత్తినేని వెంకటేశ్వర్లు, గాజర్ల శ్రీను, తాటికొండ వెంకటేశ్వరరావు, కూస రాంచందర్, అన్నపూర్ణ, పార్వతి, తాడెల దశరదం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పర్వదిన వేడుకలు



**చింతపల్లి, జనవరి 13 ( నినాదం న్యూస్) :**
మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి పండు గను ప్రజలు సోమవారం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే లేచి భోగి మంటలు వేసి ఆనందంగా పర్వది నాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటి ముంగిళ్లలో రంగవల్లులు తీర్చి, గొబ్బెమ్మలను వివిధ రకాల పూలతో అలంకరించి, గొబ్బెమ్మలను ఇంటి ముంగిళ్లలో ఉంచారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల్లో ఉన్న ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలో ఉత్తరాయణ కాల భోగి పండుగ రోజున సంక్రాంతి పూజలను విశేషంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కౌశిక్‌రెడ్డికి లేదు



**ములుగు ప్రతినిధి, (నినాదం):**
కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత పాడి కౌశిక్‌రెడ్డికి లేదని, కౌశిక్‌రెడ్డికి రాజకీయ ఓనమాలు నేర్పింది కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ పాల్గొని కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై మండిపడ్డారు. జగిత్యాల ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ పై అసభ్య పదజాలంతో దూషిస్తూ, గూండాయిజం చెలాయించిన పాడి కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించి, గూండా యాక్ట్ ఓపెన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడ్డికి రాజకీయ ఓనమాలు నేర్పిందే కాంగ్రెస్ పార్టీ అని రెండు సార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని దూషించడం నిజంగా సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో రాజకీయంగా ఎదిగి, అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టి బిఆర్ఎస్ పార్టీకి తొత్తుల మారి కాంగ్రెస్ పార్టీ రహస్యాలను ప్రతిపక్ష పార్టీకి మోసుకెళ్ళిన నీచమైన వ్యక్తిత్వం కౌశిక్‌రెడ్డిదని విమర్శించారు. మొన్నటి ఎన్నికల్లో భార్యను, కూతురును అడ్డు పెట్టుకుని గెలిచిన కౌశిక్‌రెడ్డి ఈనాడు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే వాడివి అయ్యావా అని ప్రశ్నించారు. ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు వేయించుకుని గెలిచిన కౌశిక్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడడం నీచాతినీచమని, ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గందే శ్రీను, మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్, జిల్లా బీసీ సెల్ కోశాధికారి ఓడ రాజు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జగ్గాని రఘువీర్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి ఇమ్మడి రమేష్, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిని రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 13 కిలోమీటర్లు స్కేటింగ్ చేసిన విద్యార్థులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ నుండి కాటారం మండల కేంద్రం వరకు స్కేటింగ్ చేసిన విద్యార్థులు. మహదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన 6వ తరగతి చదువుతున్న మడక మనిదీప్,5వ తరగతి చదువుతున్న లక్కీ విద్యార్థులు. తండ్రి మధు సహకారంతో స్కేటింగ్ ప్రాక్టీస్ చేసి, మహదేవ్పూర్ నుండి కాటారం వరకు 13 కిలోమీటర్ల మేర విద్యార్థులు సోమవారం స్కేటింగ్ చేశారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

## కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరాలయాన్ని రాష్ట్ర హైకోర్ట్ జడ్జి రాధరాణి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అర్చక బృందం వేదమంత్రోచ్చరణల నడుమ హైకోర్ట్ జడ్జి రాధరాణి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికి మంగళవాయిద్యాల మధ్య ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో గణపతి పూజ,స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ శుభానంద,సరస్వతీ దేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాధికారులు హైకోర్ట్ జడ్జి దంపతులకు స్వామి వారి శేష వస్త్రాలు బహుకరించి సన్మానించారు.వేదపండుతులు వారికి స్వామి వారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## మేమెంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందే



**కోదాడ/అనంతగిరి, జనవరి 13 (నినాదం న్యూస్):**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం అనంతగిరి మండల కేంద్రంలో బీసీ నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ...గత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 45 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని హైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని, కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి ఉన్నారు.

## బస్సు ఆగకముందే దిగి... ప్రాణాల మీదకు తెచ్చుకునే



**కోదాడ, జనవరి 13(నినాదం న్యూస్):**
తొందరగా దిగి ఇంటికి వెళ్లాలనే తొందరలో బస్సు ఆగకముందే దిగడంతో ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు బస్సులో ప్రయాణం చేస్తున్న వారి తెలిపిన వివరాల ప్రకారం..హుజుర్ న గ్రామానికి చెందిన జి ఉమా అంగన్ వాడి టీచర్ గా పని చేస్తుంది. పని నిమిత్తం ఆర్టీసీ బస్సులో కోదాడకు వచ్చింది. బస్సు పూర్తిగా ఆగక మదే బస్సు దిగడంతో బస్సు వెనక టైర్ క్రిందపడి కాలు నుజు నుజ్జు అయినది దీంతో బాధితురాలని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికి చాందించారు అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## పల్లెల్లో సందడి... ఘనంగా భోగి వేడుకలు



**కోదాడ/అనంతగిరి, జనవరి 13 (నినాదం న్యూస్):**
సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేస్తున్నారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్ ఆధ్వర్యంలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. జెర్రిపోతుల నాగేశ్వరరావు, ఉయ్యాల కాశయ్య ,సురుగాని శ్రీను, గుండు సురేష్ ,ఉయ్యాల నవీన్ మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కోదాడ/మునగాల ,జనవరి 13 (నినాదం న్యూస్):**
మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2003-04 బ్యాచ్ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి కావడంతో ఈ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి అనేకమంది పూర్వ విద్యార్థులు హాజరై ఆడి పాడారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని ఆనందించారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించడం నిజంగా ఆనందంగా ఉంటుందని, అన్ని కష్టాలు మర్చిపోయి సంతోషంగా గడుపుతూ స్నేహితులతో కలిసి సమయం గడపడం మరుపు రానిదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరెడ్డి, బోస్, గోపాల్ రావు, పూర్వ విద్యార్థులు గన్న శ్యామ్, షేక్ రఫీ, జి. కుమార్, క్రాంతి, రాకేష్, సుదీర్, ఝాన్సీ ,పద్మ, అనిత, రామదేవి, వనజ కవిత ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...



**కోదాడ, జనవరి 13 (నినాదం న్యూస్):**
కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని నియోజకవర్గ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలచలం నరేష్ అన్నారు. సోమవారం ఆయనమాట్లాడుతూ...కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కొలిచలం నరేష్ ను నియమించినందుకు సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ జిల్లా నాయకుల ఆదేశాలతో ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టియుడబ్ల్యూజే 143యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్, నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సలహాలు సూచనలతో యూనియన్ బలోపేతంలో భాగంగా ముందుకు కొనసాగుతానన్నారు.

## నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘన సన్మానం





**కోదాడ/అనంతగిరి, జనవరి 13 (నినాదం న్యూస్):**
కోదాడ నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన కొలిచలం నరేష్ ను సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాదే రామారావు, కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గుండ్లపల్లి ఉపేందర్, బిజెపి పార్టీ అనంతగిరి మండల నాయకులు కొలిచలం శ్రీనివాస్, జయలక్ష్మి పార్ బాయిల్ రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు గుండు రాంబాబు, రెడ్డబోయిన రంగారావు గ్రామపంచాయతీ సిబ్బంది గుండ్లపల్లి ఏడుకొండల్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రికా రంగంలో ప్రజా సమస్యలపై నిరంతరం మంచి కథనాలను రాస్తూ అనేక సమస్యల పరిష్కారానికి నరేష్ కృషి చేశారని కొనియాడారు. జర్నలిజంలో ఉన్నత విలువలను కాపాడుతున్న నరేష్ కు పదవి తగ్గడం నిజంగా అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు.

## వైభవంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం



**చింతపల్లి, జనవరి 13 (నినాదం న్యూస్) :**
మండలంలోని వింజమూరు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ హరి హర క్షేత్రంలో కొలువుతీరిన శ్రీ పద్మావతి అలివేలు మంగమ్మ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భోగి పండుగ రోజున గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలు, మేళం తాళాల మధ్య, అశేష భక్తజన సమూహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం సందర్భంగా కళ్యాణ మండపాన్ని విద్యుత్ దీపాలతో ,వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కావేటి శ్రీనివాసరావు, సుధ దంపతులు, అల్లంపల్లి వెంకటయ్య ,వసంత దంపతులు, నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలను ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కావేటి యాదమ్మ పకీర ఆధ్వర్యంలో నిర్వహించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు కల్పిస్తాం





● ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జనవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇలా సముదాయాల లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నెలకొని ఉన్న సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అధికారులతో సమావేశాలు నిర్వహించి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులు ఇళ్లలోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్ పల్లి, డి.పోచంపల్లి, దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతులతోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామని అన్నారు. రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లను ప్రారంభించిన దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 12 (నినాదం న్యూస్):** సంక్రాంతి సందర్భంగా కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్లను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా గడ్డమీద తండా గ్రామపంచాయతీలో చినావత్ లక్ష్మణ్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ముద్వేని గ్రామపంచాయతీ పరిధిలోని కోరుసకొండ తండాలో సభావట్ చందులాల్ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి గోవిందపల్లి తండాలో గోవిందపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ రాములు నాయక్ చ త్రు నాయక్ పాండు మాజీ ఉపసర్పంచ్ రమణ శారద పాండు నాయకులు రమేష్ రాందాస్ రాజా సోమల శివరాం బన్సీ సైలాల్ మన్య మహేష్ లక్ష్మణ్ రవి మల్లేష్ బాల గోపాల్, రాజేందర్ కుమార్ రాజు నాయక్ పాండు నాయక్ దేవు నాయక్ వీర నాయక్ సూర్య రమేష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా రంగారెడ్డి నగర్127 డివిజన్ గిరి నగర్ లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, సీనియర్ నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ముగ్గులను వీక్షించి గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీ .శ్రీనివాస్, గురువా రెడ్డి, ఆర్.ఎం ప్రకాష్, శ్యామ్, వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, నజీర్, మాధవి రాణి, హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్ బిజెపి అధ్యక్షుడిగా అజయ్ రెడ్డి



**అల్వాల్, జనవరి 13 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా కందాడి అజయ్ ఎన్నుకున్నారు. కందాడి అజయ్ రెడ్డి పార్టీ అభిమానులు నాయకులు ప్రత్యేక తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివి

● ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 13 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప నాయకున్ని కోల్పోయిందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికై ఢిల్లీలో చక్రం తిప్పిన ఏకైక దళిత నాయకుడు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీకి అధికార ప్రతినిధిగా ఎదిగిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు దీంతో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ బొప్పిడి గోపాల్ డైరెక్టర్లు జోగు వీరయ్య సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు జంగయ్య మంగళపల్లి నరసింహ పాండు నాయక్ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమిని పురస్కరించుకొని సత్యనారాయణ వ్రతం

**అల్వాల్, జనవరి 13( నినాదం న్యూస్)** ఆనంద్‌బాగ్ సాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని సాయిబాబా ఆలయములో ప్రతి పౌర్ణమికి శ్రీ సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేటి సోమవారం పౌర్ణమి ని పురస్కరించుకొని శ్రీ సత్యనారాయణ వ్రతం ను ఆలయ పూజారి సత్య పండిత్ ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి వ్రతమును ఆచరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృప పాత్రలు అయ్యారని ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ చైర్మన్ శ్రీ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షుడు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## లక్షడప్పులు-వేయి గొంతుల సభకు తరలిరండి

● ఊరూరా చైతన్య యాత్రలు

● ఆటపాటలతో చైతన్యం చేస్తున్న కళాబృందం



**కొడంగల్, జనవరి 13 (నినాదం న్యూస్):** ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందాకృష్ణ మాదిగ నేతృత్వంలో వచ్చే నెల 7న హైదరాబాద్ లో జరిగే లక్షడప్పులు-వేయిగొంతులు కార్యక్రమానికి బొంరాస్ పేట్ మండలం లోని అన్ని గ్రామాల మాదిగ బిడ్డలు తరలిరావాలని ఎంఆర్పిఎస్ నాయకులు తెలిపారు. మహాసభకు సంబంధించిన మాదిగ కళాబృందం జాతీయ అధ్యక్షుడు ఎన్ వై అశోక్ బృందం సోమవారం బొంరాస్ పేట్ మండలం లోని రేగడిమైలారం, తుంకిమెట్ల, నాందార్ పూర్, చౌదర్ పల్లి గ్రామాల్లో తిరుగుతూ తమ ఆటపాటలతో ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నలభైఏళ్ళుగా కొనసాగిన మాదిగ రిజర్వేషన్ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా మాదిగ ఉపకులాలో కొందరు అడ్డుపడుతున్నారనీ అన్నారు. ఫిబ్రవరి7 న జరిగే లక్షడప్పులు-వేయిగొంతులు కార్యక్రమం ద్వారా మాదిగ బిడ్డల ఆత్మగౌరవాన్ని చాటుకోవాలనీ, దానికి ప్రతిరూపంగా గ్రామగ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ చంకన దప్పునేసుకొని బయలు దేరాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు మల్లికార్జున మాదిగ, సుభాష్ మాదిగ, విజయ్ కుమార్ మాదిగ, ఏసు మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్,ఉద్యమకారిణి అనిత,అంబేద్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, జానపద కళాకారుడు అంజిలప్ప, డివిఎంసి మెంబర్ దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గ్రామీణ యువత జాతీయ స్థాయిలో రాణించాలి




**మహేశ్వరం, జనవరి 13 ( నినాదం న్యూస్) :** గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని చారకొండ మండల ఎస్ ఐ సంసుద్దీన్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలంలోని గైరాన్ తండా గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రామావత్ సాయికుమార్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించిన వారే అసలైన క్రీడా కారులని అన్నారు. వివిధ సందర్భాల్లో నిర్వహించే ఆటల పోటీలతో గ్రామీణ యువతలో స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. ఉత్సాహ భరిత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న టోర్నమెంట్ నిర్వాహక్కులకు ఎస్సై సంసుద్దీన్ అభి నందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గోపి, రాందాస్, శివరాం, హనుమంతు, బిజెపి మోర్చా నాయకులు రవి గ్రామ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం వివిధ టీంల క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు భోగి పండ్లు



**ఖమ్మం, జనవరి13( నినాదం న్యూస్):** సంక్రాతికి ముందు రోజు బోగి నాడు చిన్న పిల్లలకు 5,6రకాల పండ్లతో చిన్న చిన్న బుట్టలతో పోయడం వలన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యం తో ఉంటారని, ఆకస్మికంగా ప్రమాదాలు సంభవించవని విశ్వాసం. ఈ రోజు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ -అన్నపూర్ణ దంపతులు తమ మనవళ్లు, మనవరాలుచిరంజీవులు . విషి క, యక్షిత్, శాన్విత, శశిధర్, ప్రవస్తి ల కు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ధనలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

## భీంగల్ ఎస్ఐ వేదిస్తున్నాడని యువకుడి సెల్ఫీ వీడియో

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్) :** భీంగల్ పోలీస్ అధికారుల వేదింపులపై ఓ యువకుడు సోషల్ మీడియాలో విడుదల చేసిన పోస్టు వివాదాస్పదమైంది. భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగల్ గ్రామానికి చెందిన నిఖేష్ అనే యువకుడి సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. తన పై కాంగ్రెస్ నేత ప్రోద్బలంతో తన భార్య వరకట్న వేదింపుల పై ఫిర్యాదు చేయడంతో భీంగల్ పోలీసులు కేసు నమోదు చేసి వేదిస్తున్నారని తనకు ఆత్మహత్యనే శరణ్యమంటు 2 నిమిషాల 29 విడియో ఇప్పుడు సోషల్ మీడియా గ్రూప్ లలో రచ్చగా మారింది. తన కోసం పోలీసులను ఇంటికి పంపించి వేదించడంతో పాటు ట్రాక్టర్ తీసుకువచ్చి అప్పగించకపోతే జైలుకు పంపుతామని ఎస్ఐ బేదిరిస్తున్నాడని నిఖేష్ వాపోయాడు. తనకు ఉన్నతాధికారులు న్యాయం చేయాలని పోలీసుల వేదింపుల కారణంగా తనపై ఆదారపడిన కుటుంబాన్ని విడి ఇతర ప్రాంతాలలో తలదాచుకుంటున్నానని భాదితుడు వీడియోలో పేర్కొన్నారు.

## మలీదు జగన్ జ్ఞాపకార్థంగా క్రికెట్ పోటీలు

**ఖమ్మం, జనవరి 13 (నినాదం న్యూస్)** ఖమ్మం పట్టణానికి చెందిన రాజకీయ నాయకుడు కీ.శే. మలీదు జగన్ జ్ఞాపకార్థంగా ఖమ్మం పట్టణంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 46 జట్లు పాల్గొన్నాయి. పోటీలు ముగింపు సందర్భంగా బహుమతులు ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు, జగన్ అభిమానులు పాల్గొన్నారు.




## ఘనంగా భోగి సంబురాలు



**చేవెళ్ల, జనవరి 13(నినాదం న్యూస్):** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చేవెళ్ల మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం భోగి పండుగ సందర్భంగా ఇళ్ల ముందు ముగ్గులు వేసి భోగి మంటలతో భోగి సంబరాలను ప్రారంభించుకున్నారు. యువకులు గాలిపటాలు ఎగరవేస్తూ కేరింతలు కొట్టారు. మహిళలు తమ చిన్నారులకు నూతన వస్త్రాలు ధరించి భోగి పళ్ళు పోసి ప్రేమ అభిమానం చూపించారు. ఆడపడుచులతో ఇల్లన్ని సందడిగా మారాయి. పిండివంటలతో మహిళలు బిజీ అయ్యారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాధుల తిరు కళ్యాణం



**అల్వాల్, జనవరి 13 (నినాదం న్యూస్):** ధనుర్మాసంలో చివరి రోజు అయిన భోగి పండుగ రోజు 102 జంటలతో శ్రీ గోదారంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవము ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటలకు కళ్యాణమూర్తులకు రథయాత్ర, రాత్రి 10 గంటలకు ఏకాంత సేవతో ఈ సంవత్సర ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకమత్యంగా ఉండి కాలనీని అభివృద్ధి చేసుకోవాలి

● కైలాష్ హిల్స్ పార్క్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, జనవరి 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీ నందు 30 లక్షల రూపాయల వ్యయంతో ఆతి సుందరంగా నిర్మించిన పార్కును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు పూర్తి సహాయ సహకారాలు అందించినప్పుడు కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీ మౌలిక వసతుల కల్పనకు రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా కైలాష్ హిల్స్ కాలనీ అన్యాక్రాంతం కాకుండా నాడు దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె.ఎం.పాండు చేసిన కృషి, నేడు కాలనీ పార్కు కబ్జాలకు గురి కాకుండా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేపట్టిన చర్యలు వారిరువురితో కాలనీవాసులకు ఉన్న సాన్నిత్యాన్ని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే ను వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, సలహాదారులు మనోహర్ రావు, అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసిటిలో ప్లాట్లు అమ్ముకోవద్దు

● మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి

● అమెజాన్ సాయంతో మీరాన్‌పేట్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



**మహేశ్వరం, జనవరి 13 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం మీరా?న్ పేట్ గ్రామంలో అమెజాన్ సమస్త వారి సహాయంతో నిర్మించిన డ్వాక్రా భవన్, గ్రంథాలయం, అంగన్వాడి స్కూల్, మంచినీటి ప్లాంట్, ఓపెన్ జిమ్, మరియు పార్క్ వంటివి మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో అమెజాన్ సంస్థ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు విజ్ఞప్తి దయచేసి ఎవరు కూడా ఫార్మాసిటీలో ప్లాట్లు అమ్ముకోవద్దని రాబోయే భవిష్యత్తు ఉంటుందని మరిన్ని కంపెనీలు రాబోతున్నాయి కాబట్టి దయచేసి ఎవరూ కూడా ప్లాట్లు అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ సంస్థ ప్రతినిధులు, మరియు కందుకూరు మండలం నాయకులు మీరాన్పేట్ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దూదు చౌహాన్



**మహేశ్వరం, జనవరి 13 ( నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలలో భోగి, సంక్రాంతి, కనుమను ఆనందంగా నిర్వహించుకోవాలని, ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పునకు నాంది పలకాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం అంటే రౌడీయిజం కాదు కౌశిక్



- ఎమ్మెల్యేను చూసి నవ్వుకుంటున్న ప్రజలు
- కల్వకుంట్ల కుటుంబంపై ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల పై లేదు
- ఎమ్మెల్యే సంజయ్ పై దాడి సిగ్గుమాలిన చర్య
- ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కౌశిక్ రెడ్డికి లేదు
- మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.
- మీడియా సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుంటే మరొకవైపు ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడి హేయమైన చర్య అని దానిని మేము ఖండిస్తున్నామని ప్రణవ్ తెలిపారు. పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా ప్రజలకు ఉపయోగపడేలా పోషించిందని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడొ తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికారం మదం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీ గా, విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో, గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని, చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు. నీయోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో, నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్ధిస్తుందా? అనిప్రశ్నించారు. హుజురాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, కౌశిక్ రెడ్డి కేటీఆర్, హరీష్ రావు కు డ్రైవర్ ఆ లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్)** సహచర జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఈ మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, వాడిన పదజాలం సరిగా లేదని ప్రజా సమస్యల పట్ల నిర్వహిస్తున్న సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు కిరణ్, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాకశంకర్, మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మండల అధ్యక్షురాలు లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్ కిరణ్ రెడ్డి, సదానందం, తిరుపతి, బాబు, నరేష్ మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు అఫ్సర్, సీనియర్ నాయకులు బాబు, నరేష్, కిరణ్ రెడ్డి, పోషయ్య, నరసింహ రెడ్డి, చాంద్ పాషా, ఖాలిద్, ఉప్పు శ్రీను, అలీం మల్లిక, అనిల్, వినోద్, సాంబయ్య, ఐలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అపర భద్రాద్రిలో అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్)** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాముడు కాలు మోపిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెలరోజులపాటు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆలయ పూజారులు శేషం రామాచార్యులు వంశీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవంతో పాటు అమ్మవారి నోము కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కళ్యాణ ఘట్టాన్ని ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని మేళ తాళాలు వేదమంత్రోచ్చారణల మధ్య వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా కనుల పండుగ గా కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణ దాతలు కళ్యాణం లో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారు. అనంతరం సెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సీతారామచంద్ర స్వాములకు మొక్కులు చెల్లించుకున్నారు.

## నిరుద్యోగులకు బాసటగా నిలువనున్న సబ్బని వెంకటేష్



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్) :** డిగ్రీ పట్టాలు చేతపుచ్చుకొని ఉద్యోగాల వేటలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారని వారికి బాసటగా నిలిచి తన వంతు సహాయంగా అర్హత ఉన్నవారికి ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ కల్పన కల్పించడమే లక్ష్యంగా సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించే విధంగా కనీస డిగ్రీ విద్యార్హత ఉన్నవారికి జమ్మికుంట కేంద్రంగా మార్చిలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెంకట్ వ్యక్తిగత సహాయకులు అర్జున్, అరవింద్ లు ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మార్చి నెలలో జమ్మికుంట కేంద్రంగా మెగా జాబ్ మేళా సబ్బని వెంకట్ నిర్వహిస్తారని ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే మీడియా ద్వారా తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని అర్హతను బట్టి ఉద్యోగానికి ఎంపిక చేస్తారని దళారుల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దని నిరుద్యోగులకు అండగా ఉండాలనేది సబ్బని వెంకట్ లక్ష్యం అని వారు తెలిపారు. గతంలో కూడా ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించి తన మానవత్వాన్ని చాటుకున్నారని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో సబ్బని నిరుద్యోగులకు బాసటగా నిలుస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

- కౌశిక్ రెడ్డి ప్రవర్తన సిగ్గుచేటు
- కెసిఆర్ కేటీఆర్ వి శిఖండి రాజకీయాలు
- పాడి కౌశిక్ రెడ్డి పై స్పీకర్కు డీజీపీకి కరీంనగర్ సిపికి ఫిర్యాదు చేస్తాం
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, జనవరి 13(నినాదం న్యూస్):** సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశంలో కౌశిక్ రెడ్డి వ్యవహార శైలి సిగ్గుచేటు అన్నారు. జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్ల కౌశిక్ రెడ్డి దూకుడుగా ప్రవర్తించాడం దుర్మార్గం అన్నారు. కెసిఆర్, కేటీఆర్ ఇలాంటి సైకోలను ప్రోత్సహిస్తూ శిఖండి రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక ఎత్తుగడలు పన్నుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కుట్రలతో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకుండా అడ్డుపడుతున్నారని, ప్రతిపక్ష హోదా లేకుండా చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కించపరిచారని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ నాయకులపై చేసిన గొడవ తీరును ఖండిస్తూ, ఇలాంటి ప్రవర్తన వల్ల హుజురాబాద్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధపడుతున్నారని అన్నారు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇలాంటి సైకోలను అదుపులో పెట్టకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తోటి ఎమ్మెల్యే ఇప్పటికైనా పాడి కౌశిక్ రెడ్డి ముక్కు నెలకు రాసి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. మీరు ఇటుకలతో కొడితే మేము రాళ్లతో కొడతాం. మా నిబద్ధతను, సౌమ్యతను అలుసుగా తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలుతో ప్రజల్లో రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలపై నిబద్ధత చూపుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. పాడి కౌశిక్ రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చరిత్ర తెలుసుకోని మాట్లాడాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్, టిడిపి తదితర పార్టీల ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్ష హోదా లేకుండా చేసిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్లో ఇతర పార్టీలు స్వచ్ఛందంగా చేరితే తట్టుకోలేక అక్కసు వ్యక్తం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై స్పీకర్కు , డీజీపీకి ,కరీంనగర్ పోలీస్ కమిషనర్కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి నిలబడతామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆకారపు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం



**వెల్గటూర్,జనవరి13(నినాదం న్యూస్):** మండలంలోని కుమ్మరి పల్లె ఆదర్శ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. బీసీ విద్యార్థులు 125 రూపాయలు, ఓసి విద్యార్థులు 200 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని స్థానిక ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6వ తేది నుండి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. విద్యార్థులకు ఏప్రిల్ 10 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని సూచించారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## కమనీయం రమణీయం గోదా రంగనాథస్వామి కళ్యాణం



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణం కడుకమనీయం రమణీయంగా నిర్వహించారు. గోదా రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ వారు ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోష్ ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని చూసి తరించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పురం వైకుంఠం గర్రెపెల్లి సతీష్ కుమార్ చిదురాల శ్రీనివాస్ ప్రతి జనార్ధన్ రెడ్డి వ్యా0సాని రాజశేఖర్ కంభంపాటి శివశంకర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్ యంసాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాడులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న కేసిఆర్

### -పథకం ప్రకారమే ఏంఎల్ఏ సంజయ్ కుమార్ పై కౌశిక్ రెడ్డి దాడి

### -సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 13(నినాదం న్యూస్ ):** కౌశిక్ రెడ్డి పదే పదే మంత్రుల పై ఎమ్మెల్యేల పై దాడి చేయడం చూస్తే వెనకాల ఉండి ప్రతిపక్షనాయకుడు కేసిఆర్ ప్రోత్సహిస్తున్నట్టు స్పష్టంగా అనుమానం కలుగుతోందిని సూడా చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కౌశిక్ రెడ్డి దాడి పథకం ప్రకారమే జరిగిందని, పేదలను రైతులను అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటుంటే ఓర్వలేక వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇటువంటి దాడులను ఇప్పటికైనా ఆపాలంటే దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న కౌశిక్ రెడ్డి తో పాటు దాడులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న కేసిఆర్ పై కూడా కేసు నమోదు చేయాల్సిందిగా టౌన్ ఏసిపి వెంకటస్వామికి ఫిర్యాదు చేస్తామని, ఎమ్మల్యే కౌశిక్ రెడ్డి కి పార్టీలు మారడం భాదయితే పథకం ప్రకారం దాడి చేయలేదు అని రుజువు చేసుకోవాలనుకుంటే కేసిఆర్ దగ్గరికి వెళ్ళి 2018 లో 88 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పటికి 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నావని దళితుడు మల్లు బట్టి విక్రమార్క సిఎల్పి లీడర్ గా ఉంటే ఎందుకు ప్రతి పక్ష హోదా లేకుండా చేశావని ప్రజలకు తెలిసేలా మీడియా ప్రతినిధుల ముందు నిలదీయాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, కొరివి అరుణకుమార్, దండి రవీందర్ ,కుర్ర పోచయా, జీడీ రమేష్, అస్తపురం రమేష్, భారీ, బషీరుద్దీన్, సలీముద్దీన్, మాసుంఖాన్, ఖలీల్, బొబ్బిలి విక్టర్, మహాలక్ష్మి, షబానా, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అపోహలు వద్దు

### -నేత్రదాత పున్నం సరళ కండ్లు సజీవం

### -సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్):** నేత్ర దానంతో ఇద్దరి అంధులకు చూపు ప్రసాదించి వారి జీవితాలలో వెలుగు నింపిన నేత్ర దాత పున్నం సరళ సంస్మరణ సభ సోమవారం కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణం లోని ఎంప్లాయిస్ కాలనిలోని వారి నివాసంలో నిర్వహించారు. నేత్రదాత పున్నం సరళ తేదీ 03-01-2025 రోజున మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించి నేత్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం సంస్మరణ సభను ఏర్పాటు చేసి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై కరీంనగర్ జిల్లా కన్వీనర్ మచ్చ గిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు అవగాహన కల్పించి కుటుంబ సభ్యులకు. జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భర్త పున్నం రాంరెడ్డి, కుమారుడు అనిల్ కుమార్, కూతురు మంద పద్మ భర్త ప్రవీణ్ రెడ్డి, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య చిదురాల శ్రీనివాస్ ముత్యాల జగదీశ్వర్ , వంగల రమేష్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ రీజినల్ కోఆర్డినేటర్ మీటింగ్‌కు హాజరైన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, జనవరి 13(నినాదం న్యూస్):** కోరుట్లలోని జిజిఆర్ గార్డెన్ లో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జి 2024 - 25 సంవత్సరం లయన్ నడిపెల్లి వెంకటేశ్వరరావు డిస్టిక్ గవర్నర్ అధ్యక్షతన రీజినల్ కోఆర్డినేటర్ అండ్ జోనల్ కోఆర్డినేటర్ మీటింగ్ జరిగింది. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఆర్ సి,జడ్ సి ఈ కార్యక్రమానికి హాజరై లైన్స్ క్లబ్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలపై అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దాడికి యత్నించడం హేయమైన చర్య అని దాని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు తలదించుకునే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తన ఉందని ప్రజలు ఆయన చేస్తున్న చేష్టలను అసహ్యించుకుంటున్నారని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ పై దాడిని ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బజారు రౌడీలా ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డి

### -డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, డిసిసి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్




**కరీంనగర్, జనవరి 13(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టరేట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు గురించి ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నేత హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారిపై దుర్భాషల అడగటమే కాక సభను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించిన తీరును ఖండిస్తూ నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ గారు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కౌశిక్ రెడ్డి తనకు ఓటు వేయకపోతే భార్య పిల్లలతో సహా శవయాత్ర నిర్వహిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. మరొకసారి ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు, వ్యాఖ్యలు చేస్తే నాలుక కోస్తాం అని హెచ్చరించారు. పార్టీ చేరికల గురించి మాట్లాడుతున్న నువ్వు మీ పార్టీ అధినేత కేసిఆర్ గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి 12 మంది ఎమ్మెల్యేలను తీసుకున్నప్పుడు ఎందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. రేపు రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు నిన్ను బొంద పెట్టడం ఖాయం అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేల గౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించినా అది చట్టరీత్యా నేరమే అవుతుంది అని తెలిపినారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తించిన కౌశిక్ రెడ్డి పై చట్టరీత్య చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.

## బిసి యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 13(నినాదం న్యూస్):** బిసి యువజన సంఘం 2025 నూతన సంవ త్సర క్యాలెండర్ ను జిల్లా యువజన అధ్య క్షులు నర్సింగోజు శ్రీని వాస్ నూతన సంవత్సర కేలండర్ ను హైదరా బాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడు తూ, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 20%నుండి 42% పెంచాలని లేనిపక్షంలో రాష్ట్రంలో అగ్గి రాజేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రభుత్వం ఇంతవరకు రిజర్వేషన్లు పెంచకపోవడం బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు.

# అరటి పండ్లు తింటే మలబద్ధకం సమస్య తొలగిపోతుందా.. ఇందులో నిజమెంత..




ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో అరటి పండ్లు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటాయి. పైగా చిన్న పిల్లల నుంచి పెద్ద వయసు వారి వరకు అందరూ తినగలిగే ఏకైక పండు కూడా ఇదే. అయితే ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు ఎన్ని ఉన్నప్పటికీ వీటిని అతిగా తింటే అంతే స్థాయిలో అనర్థాలు తప్పవంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుందని అందరూ అనుకుంటారు. ముఖ్యంగా మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఈ అరటిపండు చాలా ఉపయోగపడుతుందని భావిస్తారు. ఇందులో ఉండే విటమిన్ సి, పొటాషియం శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కానీ అరటిపండ్లు ఆరోగ్యానికి నిజంగానే మేలు చేస్తాయని.. కానీ మోతాదుకు మించి తింటే మాత్రం అనర్థాలు తప్పవంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే నియమం అరటిపండ్లకు వర్తిస్తుంది. అరటిపండు ఎక్కువగా తింటే కలిగే నష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అరటిపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. కానీ అరటిపండ్లు ఎక్కువగా తినడం ప్రారంభిస్తే శరీరంలో పీచు స్థాయి పెరుగుతుంది. అప్పుడు బరువు తగ్గడం కాకుండా పెరగడం ప్రారంభమవుతుంది. అరటిపండులో చక్కెరలు కూడా పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఎక్కువగా తినడం వల్ల పొట్ట-నడుము కొవ్వు వేగంగా పెరుగుతుంది. అంతేకాదు మలబద్ధకం సమస్య కూడా పెరుగుతుంది. అరటి పండ్లను మధుమేహ వ్యాధిగ్రస్తులు మితంగా తినాలి. అరటిపండులో 'గ్లైసెమిక్ ఇండెక్స్' ఎక్కువగా ఉంటుంది. అరటిపండులో చక్కెర చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతిరోజూ పెద్ద మొత్తంలో అరటిపండ్లను తినడం వల్ల రక్తంలో చక్కెర పెరుగుతుంది. అందువల్ల డయాబెటిక్ పేషెంట్లు రోజూ అరటిపండ్లు తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మైగ్రేన్లు - అరటిపండ్లలో టైరమైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అధికంగా మైగ్రేన్లను ప్రేరేపిస్తుంది. మైగ్రేన్ ఉన్నవారు అరటిపండ్లు అస్సలు తినకూడదు.

## బ్రేక్‌ఫాస్ట్.. లంచ్.. డిన్నర్ ఇలా చేస్తే చాలు..
# బరువు తగ్గడం ఖాయం..!

బరువు తగ్గడానికి యోగిక్ డైట్ ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కేవలం ఆహారంలో పోషకాలపైనే కాకుండా, మెల్లగా, ఆనందంగా తినే అలవాట్లను కూడా ప్రోత్సహిస్తుంది. ఉదయం నట్స్, పంప్కిన్ సీడ్స్, చియా, ఫ్లాక్స్ సీడ్స్ తీసుకోవడం మంచిది. మధ్యాహ్నం మజ్జిగతో పాటు అన్నం పప్పు లేదా చపాతీ కూర తీసుకోవచ్చు. సాయంత్రం శనగలు, మఖానా, నిమ్మరసం మంచివి. రాత్రి సూప్‌ను ప్రధాన ఆహారంగా తీసుకోవడం ద్వారా శరీరానికి తేలికగా అనిపిస్తుంది. బరువు తగ్గడానికి యోగిక్ డైట్ ద్వారా కొన్ని టిప్స్ తెలుసుకుందాం. పూర్తి పోషకాలు, ఆరోగ్యకరమైన ఆహారం మీద దృష్టి పెట్టే విధానం ఈ డైట్ లో ఉంటాయి. ఈ విధానంలో సాంప్రదాయ భారతీయ శాఖాహారానికి ప్రాధాన్యత ఇస్తారు. ఈ డైట్ కేవలం ఆరోగ్యకరమైన ఆహారంపైనే కాకుండా.. నిదానంగా, జాగ్రత్తగా తినే అలవాట్లను కూడా ప్రోత్సహిస్తుంది. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

**యోగా గురువు సూచనలు**

ప్రసిద్ధ యోగా గురువు డా.హన్సాజి యోగేంద్ర బరువు తగ్గడానికి సంబంధించిన యోగిక్ డైట్ పై పలు సలహాలు వెల్లడించారు. ఈ డైట్ ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ప్రోటీన్‌ను పెంచుకోవాలని చూసే వారికి, నట్స్, సీడ్స్ పరిష్కారంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించి, అవసరమైన పోషకాలను ఇస్తాయి.



**ఎగ్స్ కంటే ఫ్లాక్స్ సీడ్స్ బెస్ట్**

ఆరోగ్యకరమైన జీవితానికి సంప్రదాయ భారతీయ ఆహారం ఎంత ముఖ్యమో ఎప్పుడూ గుర్తు చేసే డాక్టర్ హన్సాజి, యోగిక్ డైట్‌లో ప్రాముఖ్యతను వివరించారు. బరువు తగ్గించడానికి సూప్ రూపంలో ఆహారాన్ని పెంచి, ఘన ఆహారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఉదయాన్నే నట్స్ తీసుకోవడం వల్ల ప్రోటీన్ సమృద్ధిగా అందుతుంది. శరీరానికి మేలుచేసే అంశాలు. డాక్టర్ హన్సాజి చెప్పిన ప్రకారం, ఫ్లాక్స్ సీడ్స్ గుడ్డుకు సమానమైన ప్రోటీన్ అందించి, ఇంకా ఆరోగ్యానికి అనుకూలంగా పనిచేస్తాయి.

**లంచ్ ఎలా ఉండాలి ?**

మధ్యాహ్న భోజనానికి బటర్‌మిల్క్ తాగడం మంచిది. అన్నం పప్పుతో కలిపి తినడం లేదా రోటీ, కూరగాయలు తీసుకోవడం వల్ల శరీరానికి సమతుల్యం పోషకాలు అందుతాయి. ఆహారంలో సలాడ్ జోడించడం మరింత ఆరోగ్యకరంగా ఉంటుంది. ఈ విధంగా మధ్యాహ్న భోజనం చేయడం శరీరాన్ని తేలికగా ఉంచుతుంది.

**మరి డిన్నర్ సంగతి ఏంటి ?**

సాయంత్రం వేళ ఒక బౌల్ శనగలు లేదా తో పాటు నిమ్మరసం తాగడం శక్తిని కలిగిస్తుంది. రాత్రి సూప్‌ను ప్రధాన ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరానికి తేలికగా అనిపిస్తుంది. ఆకలిగా ఉంటే సూప్‌లో అన్నం లేదా రోటీ ముక్కలు కలిపి తినడం మంచిది. మిశ్రమ కూరగాయల సూప్ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఈ పద్ధతులు కేవలం బరువు తగ్గడమే కాకుండా, మంచి నిద్రనిస్తాయి.

**ఆరోగ్యకరమైన అలవాట్లు**

ఈ డైట్ విధానం కేవలం తినే ఆహారంపైనే కాకుండా, మనం తినే విధానంపైన కూడా దృష్టి పెట్టాలి. మెల్లగా, ఆనందంగా ఆహారాన్ని ఆస్వాదించడం శరీరాన్ని ఆనందించడానికి కీలకం. యోగిక్ డైట్ ద్వారా బరువు తగ్గడమే కాకుండా, శరీరానికి, మనసుకు శాంతిని కూడా పొందవచ్చు. ఈ ఆహార నియమాలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహిస్తాయి.

# చలికాలంలో మోకాళ్ల నొప్పులు ఇబ్బంది పెడుతున్నాయా?

చలికాలంలో కొబ్బరి నీరును తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. అలాగే, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులోని ఎంజైమ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. చర్మం పొడిబారటం, వృద్ధాప్య సంకేతాలను అరికట్టడంలో కొబ్బరి నీరు చాలా ఉపకరిస్తుంది. మోకాళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. శరీరంలో టాక్సిన్లను తొలగించడానికి కొబ్బరి నీరు సహాయపడుతుంది. కాబట్టి ఉదయాన్నే ఒక గ్లాసు కొబ్బరి నీటిని తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచింది. మనలో చాలా మంది కొబ్బరి నీరును వేసవిలో ఎక్కువ మంది తాగుతుంటారు. కానీ చలికాలంలో మాత్రం చాలా తక్కువగా తీసుకుంటారు. కొంత మంది అయితే మొత్తానికి కొబ్బరి నీరుని తాగడమే మానేస్తారు. కానీ ఈ కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల చలికాలంలో రోగనిరోధక శక్తిని పెంచడం, బరువు నియంత్రణ, చర్మ సంరక్షణ వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

**రోగనిరోధక శక్తి పెంపు**

చలికాలంలో చాలా మంది వ్యాధుల నుంచి రక్షణ కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటారు. కొబ్బరి నీరు దీనిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ నీటిలోని రిబోఫ్లావిన్, నియాసిన్, థయామిన్, పిరిడాక్సిన్ వంటి పదార్థాలు శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ఈ పోషకాలు శరీరాన్ని శక్తివంతంగా ఉంచేందుకు ఎంతో ఉపకరిస్తాయి, అందువల్ల చలికాలంలో కొబ్బరి నీరు తాగడం ద్వారా మీరు అనేక రోగాల బారిన పడకుండా ఉంటారు.



**బరువు తగ్గడం**

చలికాలంలో శరీర వ్యాయామం తగ్గడం, అధిక ఆహారం తీసుకోవడం, ఇవన్నీ బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే, కొబ్బరి నీరు ఈ సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నీటిలోని ఎంజైమ్ ల జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు, శరీరంలో ఉన్న కొవ్వును కూడా కరిగిస్తాయి. దీంతో బరువు పెరుగుదల ఆగిపోతుంది. అంతేకాకుండా, కొబ్బరి నీరు జీర్ణక్రియను వేగవంతం చేయడం ద్వారా ఆహారాన్ని సులభంగా పంచగలదు. ఈ ప్రభావం వల్ల, శరీరంలో విసర్జించబడని ఆహారం కొవ్వులుగా మారదు, కాబట్టి బరువు తగ్గడంలో ఇది ఒక సహజ సహాయంగా మారుతుంది.

**చర్మ సంరక్షణ**

చలికాలంలో చర్మం పొడిబారటం, పొడిబారిన దురద వంటి సమస్యలు చాలా మందిని బాధిస్తాయి. కొబ్బరి నీరు అయితే ఈ సమస్యకు మంచి పరిష్కారం. ఇందులో ఉన్న సైటోకినేస్ అనే పదార్థం చర్మానికి తేమను, తాజాదనాన్ని ఇస్తుంది. సైటోకినేస్ ఒక యాంటీ ఏజింగ్ పదార్థం, ఇది వృద్ధాప్య సంకేతాలను నెమ్మదిగా అరికట్టడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, దీని వల్ల చర్మం మరింత మృదువుగా మారుతుంది. చలికాలంలో ఆలోచన లేకుండా చర్మం తేమను కోల్పోతుంది. కాబట్టి కొబ్బరి నీరును చర్మ సంరక్షణ కోసం తీసుకోవడం అత్యంత సహాయపడుతుంది.

**మోకాళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు**

చలికాలంలో మోకాళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు చాలామందికి ఉంటాయి. అయితే కొబ్బరి నీరు ఈ సమస్యలకు చక్కటి పరిష్కారం. ఇందులోని కాల్షియం ఎముకలను బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొబ్బరి నీటిలో మెగ్నీషియం కూడా ఉంటుంది, ఇది కీళ్ల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, చలికాలంలో చాలామంది తక్కువ నీరు తాగుతారు. దాంతో టాక్సిన్‌లు శరీరంలో నిల్వ అవుతాయి. కానీ కొబ్బరి నీరు శరీరంలోని టాక్సిన్లను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. ఉదయం నిద్రలేచినప్పుడు ఒక గ్లాసు కొబ్బరి నీరు తాగడం శరీరాన్ని శుభ్రపరచడంలో, అలాగే వ్యాధుల్ని నివారించడంలో మేలు చేస్తుంది. ఈ విధంగా కొబ్బరి నీటిని చలికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగించవచ్చు. అయితే కొబ్బరి నీటిని లిమిటెడ్ గా తీసుకోవడం మంచిది.

## నినాదం మార్కెట్ — NINADAM MARKET

# రిటైర్మెంట్ అయినా నో టెన్షన్.. ఈ మూడు పథకాలతో ఎన్నో ప్రయోజనాలు




రిటైర్మెంట్ ప్లానింగ్ అనేది ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకం. దాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే జీవితంలో ఆర్థిక ఒడిదొడుకులు ఉండవు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా జీవించే అవకాశం కలుగుతుంది. ఈ విషయం చ్చాలా మంది తెలిసిందే అయినప్పటికీ, దాని ప్రణాళికాబద్ధంగా అమలు చేయలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం వారికి రిటైర్మెంట్ పథకాల గురించి తెలియకపోవడమే. ఈ నేపథ్యంలో మన దేశంలో అమల్లో ఉన్న మూడు ప్రధాన రిటైర్మెంట్ పథకాల గురించి తెలుసుకుందాం. వాటిలో డబ్బులను పెట్టడానికి ఉన్న అవకాశాలు, రాబడి, వడ్డీ, రిస్కు వివరాలు ఇవే. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ మద్దతు కలిగిన దీర్ఘకాలిక పొదుపు పథకం. ఎటువంటి రిస్కు లేకుండా ఆదాయం కోరుకునే వారికి చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ పథకం కాల వ్యవధి 15 సంవత్సరాలు. దీనిపై ఏడాదికి 7.1 శాతం వడ్డీ రేటు అందిస్తారు. ఈ రేటును ప్రతి త్రైమాసికంలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దీనిలోని డిపాజిట్లకు ఆదాయపు పన్ను చట్టం కింద మినహాయింపులు లభిస్తాయి. సెక్షన్ 80 సీ కింద రూ.1.50 లక్షల వరకూ అందజేస్తారు. ఈ పథకంపై డిపాజిట్ పై వడ్డీకి పన్ను ఉండదు. పీపీఎఫ్ కు ప్రభుత్వం మద్దతు ఉంటుంది. వచ్చే రాబడికి దాదాపు హామీ లభిస్తుంది. పన్ను రహిత వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయం అదనపు ప్రయోజనాలు. అయితే 15 ఏళ్ల లాక్ ఇన్ పిరియడ్ లిక్విడిటీని పరిమితం చేస్తుంది. దీనిలో వచ్చే రాబడులు.. ద్రవ్యోల్బణాన్ని అధిగమించకపోవచ్చు.

**ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్)**

ఈపీఎఫ్ అనేది చాలా మందికి తెలిసిన పథకం. 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు, కార్మికులు ఉన్న ప్రతి సంస్థలోనూ దీన్ని అమలు చేస్తారు. ప్రతి నెలా ఉద్యోగి, కార్మికుడికి వచ్చే జీతంలో కొంత మొత్తాన్ని దీనిలో జమ చేస్తారు. దానికి సమాన మొత్తాన్ని కంపెనీ యాజమాన్యం అందజేస్తుంది. ఉద్యోగి జీతంలో సుమారు 12 శాతం కట్ చేసి ఈపీఎఫ్ లో జమ చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దీనిపై 8.15 శాతం వడ్డీ రేటు అందజేస్తున్నారు. ప్రభుత్వం పర్యవేక్షణ ఉండడంతో రిస్కు ఉండదు. ఈపీఎఫ్ డిపాజిట్లపై రూ.1.50 లక్షల వరకూ ఉద్యోగులకు ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. పదవీ విరమణ వరకూ ఉంచితే మెచ్యూరిటీ రాబడులపై పన్ను ఉండదు. ఉద్యోగితో పాటు యజమాని కూడా డబ్బులను జమ చేయడంతో పొదుపు పెరుగుతుంది. విద్య, ఇంటి కొనుగోలు, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. పీపీఎఫ్ తో పోల్చితే వడ్డీరేటు ఎక్కువగా ఉంటుంది. అయితే జీతం పొందే వ్యక్తులకు మాత్రమే దీన్ని పరిమితం చేశారు.

**నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్పీఎస్)**


పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఎన్పీఎస్ అమలవుతుంది. ఇది మార్కెట్ లింక్డ్ రిటైర్మెంట్ సేవింగ్స్ ప్లాన్. దీనిలో ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు కలిపి ఉంటాయి. దేశంలోని పౌరులందరూ దీనిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. పదవీ విరమణ అంటే దాదాపు 60 ఏళ్ల వచ్చే వరకూ ఉంటుంది. వడ్డీ, రాబడులు 8 నుంచి 10 శాతం వరకూ ఉంటాయి. షరతులతో కూడిన పరిమిత ఉపసంహరణలకు అవకాశం ఉంటుంది. ఎన్పీఎస్ నుంచి వచ్చే రాబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. మెచ్యూరిటీ కార్పస్ లో 60 శాతం పన్ను రహితం, మిగిలిన 40 శాతాన్ని యాన్యుటీ కొనుగోలు చేయడానికి తప్పనిసరిగా ఉపయోగించాలి. దీనిపై పన్ను విధిస్తారు.

# దేశీయ స్టాక్ మార్కెట్ కుదేలు..
## - రూ.12.39 లక్షల కోట్ల సంపద ఆవిరి



అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు ఆసియా మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు భారత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లు, నిఫ్టీ 350 పాయింట్ల మేర నష్టపోయింది. దీంతో సోమవారం ఒక్క రోజే మదుపర్ల సంపద ఏకంగా రూ.12.39 లక్షల కోట్లు ఆవిరయ్యింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం (13 జనవరి) నాడు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు ఆసియా మార్కెట్లో నెగటివ్ సెంటిమెంట్ నెలకొనడం దేశీయ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఇన్వెస్టర్లు విక్రయాలపై మొగ్గు చూపడంతో ఉదయం ప్రారంభం నుంచి సాయంత్రం క్లోజింగ్ వరకు సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 350 పాయింట్ల నష్టంతో 23,100 పాయింట్ల దిగువన క్లోజ్ అయ్యింది. బీఎస్ఈ సెన్సెక్స్ 1049 పాయింట్ల నష్టంతో 76,330 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 346 పాయింట్ల నష్టంతో 23,085 పాయింట్ల దగ్గర క్లోజ్ అయ్యింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, జొమాటో, ఎల్ అండ్ టీ షేర్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అటు అమెరికా డాలర్ విలువ 2022 తర్వాత గరిష్ఠ స్థాయికి చేరింది. భారీ నష్టాల కారణంగా మదుపర్లకు సోమవారంనాడు పీడకలగా మిగిలిపోయింది. ఒక్క రోజే ఏకంగా రూ.12.39 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. మరీ ముఖ్యంగా మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఫండ్స్ ఏకంగా 4 శాతానికి పైగా నష్టాలను మూటగట్టుకున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. జీవన కాల కనిష్ఠ స్థాయిలో రూ.86.18 డాలర్ల వద్దకు పడిపోయిన రూపాయి మారకం విలువ.. చివరకు రూ. 86.61 వద్ద రూపాయి విలువ స్థిరపడింది. రూపాయి మారకం విలువ 2 ఏళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఎగుమతిదారులను ఆందోళనకు గురిచేసే అంశం.

# పండుగ వేళ కస్టమర్లకు అలర్ట్.. ఆ రోజు కూడా బ్యాంకులకు సెలవే..




సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటు తున్నాయి.. ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి చేస్తున్నారు.. అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ.. సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు.. మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది.. సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.. ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి చేస్తున్నారు.. అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ.. సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు.. మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది.. అయితే.. కనుమ నాడు సెలవుపై క్లారిటీ వచ్చింది.. 15వ తేదీ కనుమ రోజు బ్యాంకులకు సెలవు ఇచ్చినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ కోరిక మేరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ కింద ఏపీ ప్రభుత్వం సెలవు ప్రకటించింది.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది.. అయితే.. కనుమ నాడు.. తెలంగాణలో మాత్రం బ్యాంకులు యథావిధిగా కొనసాగుతాయి.. దీనిపై బ్యాంకర్ల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.. కాగా.. జనవరి 15న ఏపీలో బ్యాంకులకు సెలవు ప్రకటించిన నేపథ్యంలో కస్టమర్లు దానికి తగినట్లు బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవాలని బ్యాంకర్ల ప్రతినిధులు కోరుతున్నారు.. ఆ తర్వాత మరుసటి రోజు అంటే.. గురువారం బ్యాంకులు యథావిధిగా తెరుచుకోనున్నాయి..

# ఇంటర్నెట్ లేకుండానే యూపీఐ చెల్లింపులు..

**ఈ టిప్స్‌తో సాధ్యమంతే..!**

భారతదేశంలో 2016లో నోట్ల రద్దు తర్వాత యూపీఐ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. భౌతిక నగదు లేకుండా చెల్లింపులను సులభతరం చేసేలా ఎన్‌పీసీఐ యూపీఐ చెల్లింపులను లాంచ్ చేసింది. చిల్లర సమస్యకు యూపీఐ చెల్లింపులు చెక్ పెట్టాయి. అయితే యూపీఐ చెల్లింపులు చేయాలంటే కచ్చింగా ఇంటర్నెట్ కావాలి అనే విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇంటర్నెట్ అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులను ఎలా చేయాలో? ఓ సారి తెలుసుకుందాం. ప్రస్తుతం డిజిటల్ యుగంలో యూపీఐ మన రోజువారీ జీవితంలో అంతర్భాగంగా మారింది. రెస్టారెంట్‌లో షాపింగ్ చేయడానికి లేదా భోజనానికి చెల్లించాలన్నా మనలో చాలా మంది ఆన్‌లైన్ చెల్లింపులపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. అయితే ఈ లావాదేవీలు ఇంటర్నెట్ కనెక్టివిటీపై ఆధారపడి ఉంటాయి.



అయితే ఒక్కోసారి ఇంటర్నెట్ సరిగ్గా పని చేయకపోతే మన యూపీఐ చెల్లింపులకు అంతరాయం కలిగిస్తుంది. అయితే ఇంటర్నెట్ లేకుండాన యూపీఐ చెల్లింపులను చేయవచ్చని చాలా మందికి తెలియదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ఇంటర్నెట్ సదుపాయం లేకుండా యూపీఐ చెల్లింపులను అనుమతించే కొత్త సేవను ప్రవేశపెట్టింది. యాక్టివ్ ఇంటర్నెట్ లేకపోయినా యూపీఐ సేవలను అధికారిక యూఎస్ఎస్‌డీ సర్వీస్‌ను ఉపయోగించి యూపీఐ సేవలను పొందవచ్చు. ‌*99ఌ డయల్ చేయడం ద్వారా బ్యాంకింగ్ సేవలను ఆఫ్‌లైన్‌లో యాక్సెస్ చేయడానికి వినియోగదారులను అనుమతి ఉంటుంది. ఈ నంబర్ ద్వారా వినియోగదారులు ఇంటర్‌బ్యాంక్ ఫండ్ బదిలీలు, ఖాతా నిల్వలను తనిఖీ చేయడం, యూపీఐ పిన్‌లను సెట్ చేయడం లేదా మార్చడం వంటి వివిధ బ్యాంకింగ్ సౌకర్యాలను యాక్సెస్ చేయవచ్చు.

## మంచిర్యాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్):** మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల గోదావరి నది తీరాన నిర్మిస్తున్న మహా ప్రస్థానం నిర్మాణ పనులు పరిశీలించడంతో పాటు మార్కెట్ రోడ్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాప్రస్థాన నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల సత్య నారాయణ, తూముల నరేష్, పూదరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గిరి ప్రదక్షిణ



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 13(నినాదం న్యూస్) :** జైపూర్ మండలంలోని వేలాల గట్టు మల్లన్న ఆలయ గిరి ప్రదక్షిణకు సోమవారం భక్తులు పోటెత్తారు. ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున గిరి ప్రదక్షణ నిర్వహిస్తారు. 3వ గిరి ప్రదక్షణకు మంచిర్యాల బస్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## కోడి పందాల స్థావరంపై దాడి, 12 మందిపై కేసు

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి13, (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిష్టాపూర్ గ్రామ శివారులో డబ్బులు పందెంగా పెట్టి కోడి పందాలు ఆడుతున్నారు. విశ్వసనీయమైన సమాచారంతో జైపూర్ ఎస్సై శ్రీధర్ తన సిబ్బందితో కలిసి కోడిపందాల స్థావరాలపై దాడి చేశారు. కోడి పందాలు నిర్వహిస్తున్న 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద రూ.43220 నగదు, రెండు కార్లు, మూడు బైకులు, రెండు కోడి కత్తులు, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై శ్రీధర్ పేర్కొన్నారు . కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

## వాకర్స్అసోసియేషన్ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు

**సుల్తానాబాద్ జనవరి 13 (నినాదం న్యూస్):**



వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పం డగ నుపురస్కరించుకొని సోమవారం సుల్తానాబా ద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వా కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభ వంగా జరిగాయి.ఈ కార్యక్రమంలోమాజీ సర్పం చ్ ఐల రమేష్,వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరగోని రవీందర్ గౌడ్,కోశాధికారి కామని శ్రీ కాం త్, కొమురవెల్లి భాస్కర్,నిట్టూరి శ్రీనివాస్,చొప్పరి సుమన్,కామణి వెంకటేశం,కొలిపాక రవీందర్, ఎ లగందులమల్లేశం,పరుశురాం,రామకృష్ణ,రామ చంద్రం,విజయ్,ఎల్లయ్య,చంద్ర మౌళి,రమేష్, కం దునూరి కుమార్,ఉల్లంగుల శ్రీనివాస్,ప్రశాంత్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్లో ఘనంగా రంగనాయకుల స్వామి కళ్యాణం

**సుల్తానాబాద్, జనవరి 13 (నినాదం న్యూస్):**



సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ పెరిక ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయ కుల స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు.పవిత్రమైన ధనుర్మాసం ని పురస్కరించుకొ ని ఈ నెల రోజులుగా వైష్ణవ ఆలయాల్లో తిరుప్పా వై వ్రత పూజలు కొనసాగుతుండగా చివరి రోజున గోదా కళ్యాణం చేయడం ఆనవాయితీ . ఇందులో భాగంగా సోమవారం పెరిగేదిద్ద ఆంజనేయస్వామి ఆలయంలో చేరి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల రా మేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యం లో డైరెక్టర్ కత్తర్ల పోచమల్లు స్వరూప తదితరులు ఆ ధ్వర్యంలో గోదా కళ్యాణం నిర్వహించారు.అనం తరం భక్తులకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమం లో మెంగని చంద్రశేఖర్ రాధా,గుబ్డే సంతోష్ రేణు కా ,సాదుల సుగుణాకర్,గొట్టం మహేష్, కత్తర్ల చం దర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### -ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని జనవరి 13 (నినాదం న్యూస్):**



సంక్రాంతి పర్వదిన సంద ర్భంగా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకో వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సోమవా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలకు సంక్రాంతి పర్వదినం పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపు తూ, సిరులు కురిపించే సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరూ వైభవంగా జరుపుకోవాలని ఆశించారు. భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా భారతదేశంలో జరుపుకునే అతిపెద్ద పండుగలలో ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి పండుగ అని, ఋతువులు మారే క్రమాన్ని తెలిపే అత్యంత ముఖ్యమైన పర్వదినం మకర సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని, రైతులకు సకాలంలో తమ పంట చేతికి రావాలని కోరుకున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ అంటే ఒక ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయం కలిగినదని ఆయన తెలిపారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణం

**పెద్దపల్లి,జనవరి 13(నినాదం న్యూస్):**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గోదాదేవీ రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. పట్ట ణంలోని శ్రీ.వేంకటేశ్వర ఆల యం,కోదండ రామాలయం, పెద్దకల్వల క్యాంపులోని శ్రీ. వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుల చెల్లించుకున్నారు.

# పద్మావతి కాలనీలో ఆకట్టుకున్న రంగవల్లులు!!

- రెట్టింపు ఉత్సాహంతో పోటీలో పాల్గొన్న మహిళా మణులు
- సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిలిచిన ముగ్గులు
- సకల సంబరాల కలయికే సంక్రాంతి పండగ
- కాలనీ ప్రజల కోసం వికాస్ కళాశాల సహకారం అభినందనీయం
- 25వ డివిజన్ కార్పోరేటర్ నగునూరి సుమలత రాజు







**గోదావరిఖని: జనవరి 13 (నినాదం న్యూస్):** సకల సంబరాల కలయికే సంక్రాంతి పండగ అని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ 25వ డివిజన్ కార్పోరేటర్ నగునూరి సుమలత రాజు. ఈ మేరకు సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సుమలత రాజు విజేతలుగా నిలిచిన ప్రథమ లావణ్య, ద్వితీయ అశ్విత హాసిని, తృతీయ సునీత వర్షలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... పద్మావతి కాలనీ ప్రజల కోసం బృహత్తరమైన ఆలోచన చేసిన కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్ సహకారం అభినందనీయమని అన్నారు. మహిళలందరూ ఒకచోట సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలలో పాల్గొని తమ తమ అభిరుచులను ముగ్గుల ద్వారా సమాజానికి తెలియజేయడం హర్షించదగిన విషయమని తెలిపారు. ప్రతి ఏటా మహిళలందరూ ఇలాగే సంక్రాంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా వేసిన ముగ్గులు కాలనీవాసులనే కాక ముగ్గులను తిలకించిన వారిని సైతం ఆకట్టుకోవడం కొస మెరుపు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి పోటీదారు మహిళలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, రమేష్, కిరణ్, లక్ష్మీనరసయ్య, శ్రీనివాస్, అధిక సంఖ్యలో మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సెలవని తెలియక సమస్యలతో వచ్చారు

- మంచిర్యాలలో ప్రజావాణి ప్రజల ఇక్కట్లు

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 13 (నినాదం న్యూస్):** ప్రజావాణిలో విన్నవించుకునేందుకు సోమవారం జిల్లానలుమూలల నుండి వినతులతో ప్రజలు కలెక్టరేట్ కు వచ్చారు. భోగి పండుగ సందర్భంగా సెలవు కావడంతో సోమవారం నస్పూర్ లోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించలేదు. విషయం తెలియక చాలా మంది తమ సమస్యలు విన్నవించేందుకు కలెక్టరేట్ కు రాగా,వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. సమాచారలోపం మూలంగా వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సివచ్చింది.దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు చేసేదేమి లేక నిరుత్సాహంతో వెనుతిరిగారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద ఫిర్యాదుల పెట్ట ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. తద్వారా ప్రజావాణి లేనిరోజు సైతం ప్రజలు వినతులు సమర్పించుకునేందుకు వీలుంటుందని వ్యాఖ్యానిస్తున్నారు.

### రోడ్డు కబ్జాతో ఇబ్బందిగా రాకపోకలు...



బెల్లంపల్లి మున్సిపాలిటీలోని బూడిద గడ్డ బస్తీలో 11 ఏళ్లుగా నివాసం వుంటున్నాము. రాకపోకలకు గల రోడ్డుపై ఓ వ్యక్తి ఇటీవల షెడ్డు నిర్మించడంతో నడవడానికి వీలు లేకుండా పోయింది. దీనిపై మున్సిపల్ కమిషనర్ కు నెల రోజుల క్రితం వినతి పత్రం అందించాను. నెలరోజులు గడిచినా కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జిల్లా కలెక్టర్ సార్ అక్రమ కట్టడాన్ని తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నాం.

**-ముంతాజ బోద్దీన్, బెల్లంపల్లి**

### రెండు నెలలుగా పింఛన్ ఆగింది



నేను గత రెండేళ్లుగా వికలాంగుల పెన్షన్ తీసుకుంటున్నాను. కానీ నాకు రెండు నెలలుగా పింఛన్ ఆగిపోయింది. కలెక్టర్ సార్..నాకు పించన్ వచ్చేలా చర్యలు తీసుకోగలరు.

**-రాజేష్, చెన్నూరు**

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

### -టిఆర్ఎస్ నేత ముసిపట్ల తిరుపతిరెడ్డి



**జమ్మికుంట, జనవరి 13 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సామాన్య ప్రజలతో పాటు ఎమ్మెల్యేలకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని నిజాలు మాటాడితే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందని వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తే అది భరించలేని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేయడం దిక్కుమాలిన చర్య అని ఆయన అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యే కే తెలంగాణలో రక్షణ లేకుండా పోయిందని అక్రమంగా కేసులు పెడితే భయపడే వారు ఎవరూ లేరని ఆయన అన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వ రంలో శ్రీ గోదారంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైష్ణవ సంప్రాదాయ పద్దతిలో ఘనంగా నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయా మైన శ్రీ రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా నెల రోజులపాటు నిర్వహించిన తిరుప్పావై పారయాణాలు నేటితో ముగియడంతో సోమవారం అర్చకుల వేద మంత్రోచ్చరణల, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ గోదారంగనాయక స్వామి కళ్యాణ క్రతువును అంగరంగ వైభవపేతంగా నిర్వహించారు.అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు...ఈ కార్యక్రమంలో ఆలయాధి కారులు, స్తానికులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## చిన్నపిల్లలతో వచ్చేవారు జాగ్రత్తగా ఉండాలి

### -ఏసిపి తిరుమల్



**భీమదేవరపల్లి జనవరి 13 (నినాదం న్యూస్):**
కొత్తకొండ జాతరకు చిన్నపిల్లలతో వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని కాజీపేట ఏసిపి తిరుమల్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి జాతరలో సంక్రాంతి పండుగ రోజు వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో రావడంతో కొక్కుల హర్షిత్ ములుగు వెంకటాపూర్ కు చెందిన బాబు తప్పిపోవడంతో అతని గుర్తించి వారి తండ్రి విష్ణు కు ఏసిపి తిరుమల్, సీఐ రమేష్ ఆధ్వర్యంలో అప్పగించడం జరిగింది. బాలుడు తల్లిదండ్రులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం



**మంథని జనవరి 13 (నినాదం న్యూస్):**
సంక్రాంతి పండగ సందర్భంగా మంథని మున్సిపల్ పరిధి శ్రీరాంనగర్ లో యూత్ కాంగ్రెస్ నాయకుడు కెక్కర్ల మారుతి గౌడ్, రిమ్మలపూడి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. సంక్రాంతి పండగ వైభవాన్ని చాటేలా ముగ్గులు వేసిన మహిళలను ఈ సందర్భంగా వారు అభినందించారు. ప్రథమ బహుమతి కె.శ్రీజ, ఎన్.స్రవంతి, ద్వితీయ బహుమతి దేవి, స్వరూప, తృతీయ బహుమతి వర్ష, లిపిక, కోహిత, జాహ్నవిల జట్లు గెలుపొందగా, వారికి బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర-శంకర్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, నాయకులు పేరవేన లింగయ్య, పెంటరి రాజు, ఆకుల శ్రీనివాస్, జాని, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు....**
సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ సురేష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా నిర్వహించే పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర-శంకర్, నాయకులు పేరవేన లింగయ్య, కన్నెవేన కుమార్ యాదవ్, ఓదెలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన బోగి సంబురాలు



**చేవెళ్ల జనవరి 13( నినాదం న్యూస్):-**
తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. పల్లెలు, పట్నాలు అన్న తేడా లేకుండా జనం పొద్దున్నే లేచి భోగి మంటలు వేసుకున్నారు. తమ లోగిళ్ల ముందు భోగి మంటల కాంతులు విరజిమ్మాయి. ఆ తర్వాత తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు.

## కాకర్లపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు



**మంథని జనవరి 13 (నినాదం న్యూస్):**
మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మా తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.సోమవారం గ్రామంలో ఒగ్గు కళాకారులు డోలు చప్పులతో ఇంటి ఇంటికి మహిళలు బోనం ఎత్తుకొని శివసత్తులతో పెద్దమ్మా తల్లి గుడి వద్దకు చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ... గుడి ముందు ఒగ్గు కళాకారులచే పట్నం వేసి బోనాలు చెల్లించారు.అనంతరం పెద్దమ్మా తల్లికి మొక్కులు చెల్లించుకుని మంథని ప్రాంతం పాడి,పంటలతో సుభిక్షంగా అందరు బాగుండాలని ఆ దేవున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ , మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమ, సింగర్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కౌన్సిలర్ నక్క నాగేంద్ర- శంకర్, ఐఎన్టీసీ నాయకులు పేరవేన లింగయ్య యాదవ్, జిల్లా మీడియా ఇన్చార్జి అరెల్లి కిరణ్ గౌడ్,సునీల్,కన్నెబోయిన కుమారస్వామి, కన్నెబోయిన ఓదెలు,తాత రాజయ్య,ఏలకుర్తి కత్తయ్య,మాదరబోయిన గట్టయ్య,ఏలకుర్తి మహేష్,మాదరబోయిన రాము,కిషన్,వెంకటేష్ , యాదవ కులస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి మేళవించే పండుగ సంక్రాంతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 13:** మన సంస్కృతి,సంప్రదాయాల మేళవించే పండుగ సంక్రాంతి అని జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధు సూదన్ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి,సంక్రాంతి పండుగల సందర్భంగా గత వారం రోజులుగా ముగ్గుల పోటీలు,వేగపు నడక,చదరంగం,క్యారం పోటీలు ,వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో పోటీల్లో గెలిచిన విజేతలకు ,విశిష్ట సీనియర్ సిటీజెన్లకు,మహిళలకు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నాటి కాలపు ఆత్మీయతలను, అనుబంధాలను పెంచడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో పి.మధుసూ దన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు కేసులను పరిష్కరిస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయకట్టు సాగునీటి సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత

- యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సరఫరా పనులు చేపట్టాం
- ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి
- మంచుకొండ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు




**ఖమ్మం, జనవరి 13 (నినాదం న్యూస్) :** ఆయకట్టుకు సత్వరమే సాగునీరు సరఫరా చేసే పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ చేపట్టామని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో రూ. 66.33 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మంచుకొండ చిన్న నీటి ఎత్తిపోతల పథకం ఆన్ లెఫ్ట్ బ్యాంక్ ఆఫ్ ఎన్.ఎస్. ఎల్.బి.సి. నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం కింద 54 కోట్లతో 2400 పైగా ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. మంచుకొండ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందుకోబోతున్న రైతులకు డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకులు చేయలేని పనులను సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ రాజ్యంలో మనం అమలు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేశామని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ వంటి మరో 4 కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మనం చేపట్టే పనులను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో వ్యవసాయం ప్రాధాన్యంగా ఉందని, ఇక్కడ వ్యవసా యదారిత పరిశ్రమల ఏర్పాటుకు మనమంతా ప్రణాళిక ప్రకారం పని చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ, 2500 ఎకరాలకు సాగు నీటి సరఫరా చేసేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం 66 కోట్లతో చేపట్టిందని అన్నారు. సాగునీటి వసతి లేని పొలాలకు అపర భగీరథుడై మంత్రి తుమ్మల ప్రత్యేక కృషితో మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని అన్నారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీటి సరఫరా చేసేందుకు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా నిధులు మంజూరు చేసే ఆర్థిక శాఖ మంత్రి మన దగ్గర ఉండటం మన అదృష్టమని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మంచుకొండ ఎత్తిపోతల పథకం చాలా మంచి పథకమని, 54 కోట్ల ఖర్చుతో 27 చెరువుల క్రింద 2400 ఎకరాల ఆయకట్టు రావడం చాలా సంతోషకరమని అన్నారు. రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా నాయకులు రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని, ముఖ్యమైన శాఖలు ఆర్థిక, వ్యవసాయ, రెవెన్యూ, హౌసింగ్ శాఖ లు మొత్తం ఖమ్మం జిల్లాకు ఉన్నాయని అన్నారు. డిసెంబర్ నెలలో ప్రభుత్వ బాధ్యతలు చేపట్టి ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.












## దిన పత్రికలు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం

- నినాదం దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, డాక్టర్ వైభవ్ రెడ్డి




**చేవెళ్ల జనవరి 13(నినాదం న్యూస్):** పత్రికలు ప్రజాస్వామ్యంలో మూలస్తంభంగా కీలక పాత్ర వహిస్తాయని అందుకే వాటిని ఫోర్త్ ఎస్టేట్ గా పరిగణిస్తారని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు.సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో "నినాదం న్యూస్" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీజేపీ మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో దిన పత్రికలు మూల స్తంభాలుగా కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు ప్రజలకు తెలియజేస్తాయని, అదేవిధంగా వాటిపైన ప్రజలకు సమాచారాన్ని తెలియజేసేయజేసీ, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తాయన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పత్రికలు వివరిస్తాయని ప్రభుత్వం పారదర్శకత జవాబుదారి తనం సమర్థవంతమైన పాలను అందించడానికి అందించ దానికి తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి షాబాద్ మండల అధ్యక్షుడు మద్దూరి మానయ్య మొయినాబాద్ మండల అధ్యక్షుడు మాదాపురం శ్రీధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే పత్రిక 'నినాదం దిన పత్రిక'

- నినాదం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన, మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



**చేవెళ్ల జనవరి 12(నినాదం న్యూస్):** ప్రజా సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి చేరావేయడంలో దినపత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని చేవెళ్ల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నినాదం " దిన పత్రిక " నూతన క్యాలెండర్ ను మద్దెల శ్రీనివాస్, పత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న " నినాదం " దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తోందని అన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కథనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సహకరించాలన్నారు. ముందుగా " నినాదం "శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నినాదం పాత్రికేయుడు నరేందర్, క్యూ న్యూస్ రిపోర్టర్ సత్యం, ప్రజా జ్యోతి రిపోర్టర్, నర్సాని రమేష్, అభి వెంకట్త రెడ్డి దితరులు పాల్గొన్నారు.




## సెలబ్రేషన్స్‌లో సినీహీరోలు






దేశ వ్యాప్తంగా సంక్రాంతి సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. తెలుగువారి పెద్ద పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సోమవారం భోగి సందర్భంగా భోగి మంటలు వేస్తూ.. సందడి చేస్తున్నారు. సినీ తారలు అభిమానులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. సాయిధరమ్ తేజ్, రామ్ పోతినేని కూడా విషెస్ తెలిపారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. "ప్రతి రోజు బాగుండాలని భగవంతుడిని కోరుకుంటాం. అందరూ బాగుండాలి. సంక్రాంతి అంటే రైతు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఇలాంటి పండగలను ఆనందంగా జరుపుకోవచ్చు. సినిమా మిత్రులకు వారు తీసిన సినిమా హిట్ అయితేనే నిజమైన పండగ. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరవు కాటకాలు రాకూడదని, రైతు బాగుండాలని కోరుకుంటున్నా. జాగ్రత్తగా పండగ చేసుకోండి" అంటూ అందరికీ సంక్రాంతి విషెస్ చెప్పారు మంచు విష్ణు. వైజాగ్‌లో జరుగుతోన్న సంక్రాంతి వేడుకల్లో సాయికుమార్ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. 1975 జనవరిలో తన మొదటి సినిమా విడుదలైందని.. తాను ఇండస్ట్రీకి వచ్చి 50 సంవత్సరాలు అయిందని అందుకే ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకమన్నారు.

## డాకు మహారాజ్‌కు మొదటి డే వసూల్ ఎంతో తెలుసా..?



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.

## ఈ క్షణాలు మరిచిపోను : దుబాయ్‌లో అజిత్‌కుమార్




కోలీవుడ్‌లో మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అజిత్‌కుమార్. ఈ స్టార్ యాక్టర్ సినిమాలతో కోట్లాది మంది అభిమానులకు వినోదాన్ని అందించడమే కాదు తన రేసింగ్ స్కిల్స్‌తో యావత్ భారతదేశ గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. దుబాయ్ 24 సిరీస్‌లో భాగంగా అజిత్ కుమార్ టీం జరిగిన ఎండ్యూరెన్స్ రేసు లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ రేసింగ్‌లో అజిత్ కుమార్ టీం పోర్చే 992 కేటగిరీలో 3వ స్థానంలో నిలువగా.. దుబాయ్ 24 సిరీస్‌లో 23వ ప్లేస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అజిత్ కుమార్ రెపరెపలాడుతున్న మువ్వన్నెల జాతీయ జెండాను పట్టుకొని గ్యాలరీవైపుకు ఆనందంతో పరుగెత్తుకొచ్చాడు. అందరికీ భారత జెండాను చూపిస్తూ దేశమంతా గర్వించేలా చేశాడు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కార్ రేసింగ్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచిన అజిత్ కుమార్ టీంకు అభిమానులు, ఫాలోవర్లు, రేసింగ్ లవర్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొన్ని రోజులుగా దుబాయ్ కార్ రేసింగ్ కోసం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటుడగా అజిత్ కారు ట్రాక్‌ను ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో భారీ ప్రమాదం తప్పింది. స్వల్ప గాయాలతో బయటపడ్డ అజిత్ కుమార్ తన టీంతో కలిసి ఏ మాత్రం తగ్గేదేలా అంటూ సత్తా చూపించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాడు.

## ఆ రోజులను గుర్తు చేసుకున్న అల్లుఅర్జున్

**'అల వైకుంఠపురములో' సినిమాకు ఐదేళ్లు**



అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'అల వైకుంఠపురములో'. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. అల్లు అరవింద్, రాధాకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా వచ్చి ఐదేళ్లు పూర్తి కావడంతో అల్లు అర్జున్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని పోస్ట్ చేశారు. సినిమా థియేటర్లు ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివిక్రమ్, చినబాబు, అల్లు అరవింద్, తమన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రానికి జీవం పోసిన నటీనటులు, సిబ్బందితో పాటు మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈ మూవీ సమయంలో దిగిన ఫోటోలను షేర్ చేశారు. ప్రస్తుతం బన్నీ చేసిన పోస్టర్ వైరల్‌గా మారింది.

## ఊర్వశి రౌతేలాతో మళ్లీ స్టెప్పులేసిన బాలయ్య



హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు. ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది. దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.

## ప్రేమలో పడ్డ జాన్వీ కపూర్, హార్దిక్ పాండ్యా



జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా పీకల్లోతు ప్రేమలో ఉన్నాడని.. వాళ్లిద్దరూ ఈ మధ్యే మాల్దీవులకు వెకేషన్‌కు వెళ్లారంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించడంతో చాలా మంది నెటిజన్స్ ఇది నిజమేనని అనుకున్నారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా ఫేక్ అని తేలింది. ఈ ఫొటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవి అని బయటపడింది. దీంతో డేటింగ్ వార్తలు ఒట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది. జాన్వీకి ఇంకా పెళ్లి కాని విషయం తెలిసిందే. ఆమె వరుస సినిమాలు చేస్తూ మరింత బిజీ అవుతోంది. 'దేవర' తర్వాత తెలుగులో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ సరసన క్రేజీ ప్రాజెక్ట్‌లో శ్రీదేవి కూతురు నటిస్తోంది. 'ఆర్సీ 16'గా పిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా కూడా వరుస క్రికెట్‌తో బిజీగా ఉన్నాడు. భార్య నటాషా స్టాంకోవిచ్‌తో విడాకులతో ఆ మధ్య బాగా వార్తల్లో నలిగాడు పాండ్యా. ఐపీఎల్-2024 సమయంలో కెప్టెన్సీ కాంట్రవర్సీ, భార్యతో విడాకులు.. ఇలా వివాదాలకు కేరాఫ్‌గా నిలిచాడు. అయితే టీ20 వరల్డ్ కప్ విజయంతో హార్దిక్ వాటన్నింటినీ అధిగమించి అందరి మనసులు గెలుచుకున్నాడు. తిరిగి పాజిటివిటీ వైపు నడుస్తూ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నాడు.

## దావూది పాటకు ఎన్టీఆర్‌ను దించేసిన బుడ్డోడు : ఇంప్రెస్ అయిన తారక్



సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు. చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది. ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు. బుడ్డోడి డ్యాన్స్ చాలా ముద్దుగా ఉందంటూ రిప్లై ఇచ్చాడు తారక్. ఇప్పుడీ వీడియోతోపాటు తారక్ ఇచ్చిన రిప్లై నెట్టింట హల్ చల్ చేస్తోంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741